From Diaspora to Dynasty
An NRI's Political Revenge

RANI

బీభత్సం



By RAMU VIDADALA

[ఈ కథలోని పాత్రలు కేవలం కల్పితం]

మూల్యం : ఉచితంగా మాత్రమే చదవచ్చు

రచన

విడదల రాము

కాలం

డిసెంబర్ 2025

Version 2.0

అలా మొదలయ్యింది

నా స్నేహితుడికి ఈ పుస్తకం డ్రాఫ్ట్ పంపాను, ఒక సారి ఈ పుస్తకం 'బీభత్సం' కరెక్టుగా రాసానో లేదో చెప్పమన్నాను. కాకపోతే నా స్నేహతుడు అతను బిజీగా ఉండటంతో తన బావకు పంపాడు.

బావ, ఒక సారి నేను పంపిన పుస్తకం చదివి ఎలా ఉందో రేపు కలసినప్పుడు చెప్పు అని అన్నాడు. నిన్నే ఒక పుస్తకం చదవడం మొదలెట్టగానే నిద్ర వచ్చింది అన్నాడు...

నా స్నేహితుడు బావ తో మాట్లాడుతూ, ఈ పుస్తకం చదువు నీకు నిద్రకూడా పట్టదు అని అనటంతో బావ ఈ పుస్తకం మొత్తం చదివాడు...

మరో సంఘటన, నా స్నేహితురాలికి పిట్టల దొర క్యారక్టర్ కు సంబందించిన రెండు పేజీలు ప్రింట్ చేసి, మేడం మీరు ఈ రెండు పేజీలు చదివి చెప్పండి అని అడిగాను...

ఆమె చదివి, సార్ ఇదంతా నిజమేనా అని నన్ను అడిగింది. పల్నాడు నియోజకవర్గం కు చెందిన ఒక వ్యక్తి నా పక్కన ఉన్నాడు, అతను అందుకొని అవును అక్కడ రాసింది అంతా నిజమే అన్నాడు...

మీరు రాసింది నిజమే అయితే, ఒక మహిళ గా నేను పిట్టల దొరను చంపేయాలని పిస్తుంది అని అన్నది...

ఆది విన్న నాకు ఆశ్చర్యం వేసింది...

(1)
పరిచయం

ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు నియోజకవర్గంలో జన్మించాడు స్వామి. అతనిది మధ్య తరగతి కుటుంబం, కష్టపడి చదువుకొని ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. దేశం కాని దేశంలో, ఊరు కాని ఊరులో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ నిత్యజీవన పోరాటంలో విజేతగా నిలిచి ఉద్యోగం సంపాదించి అమెరికా లో స్థిరపడ్డాడు. స్వామి సతీమణి పేరు రాణి.

కొంతకాలం తరువాత స్వామి తనకున్న తెలివితేటలతో తోడపుట్టిన తమ్ముళ్ల సహకారంతో ఒక software పరిశ్రమను అమెరికాలో ఆ తరువాత ఇతర యూరోప్ దేశాలతో పాటు మన భారతదేశంలో కూడా విస్తరించాడు. నిరాడంబరత, స్పష్టమైన ఆలోచనా విధానం, వృత్తి పట్ల అంకితభావం స్వామి వక్తిత్వ విశిష్టతలు.

కృషి ఉంటే మనుషులు ఋషులౌతారో లేదో కానీ, మహాపురుషులు మాత్రం అవుతారు. వ్యక్తిగతంగా, వ్యవస్థాగతంగా, సంస్థాగతంగా మంచి పేరుతో చెడు చేసి బలాదూర్ గా చెలామణి అయ్యే నేటి వ్యవస్థలో నూటికో, కోటికో నికార్సయిన వాళ్ళు పుడతారు. చరిత్రలో చెరగని ముద్ర వేస్తారు. అలాంటి వ్యక్తిత్వం వున్న వ్యక్తి స్వామి. హైదరాబాదు లాంటి పెద్ద పెద్ద నగరాలలో తనకు పరిచయాలు, బంధువులు లేకపోవడంతో తన స్వగ్రామానికి దగ్గరగా వున్న గుంటూరులో తన సాఫ్ట్ వేర్ పరిశ్రమను స్థాపించాడు.

నూతన ఆంద్రప్రదేశ్ లో కొత్త ముఖ్యమంత్రి తన అమెరికా పర్యటనలో NRI లను మన నూతన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించమని కోరడం జరిగింది. మన రాష్ట్ర అభివృద్ధిలో సహకరించి కొత్త రాష్ట్ర దశను మార్చేందుకు ముఖ్యమంత్రి పిలువుకు ఆకర్షితుడైన స్వామి అమరావతి వచ్చి కొత్త రాజధానిలో తన సంస్థను విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడు.

స్వామి స్వగ్రామం కొండవీడు, ఈ గ్రామం పల్నాడు నియోజకవర్గంలో ఒక భాగం. కొండవీడు గ్రామ ప్రజలకు స్వామి అంటే స్వామి ఒక ఆత్మీయుడు, ఒక స్నేహశీలి, ఒక ఓదార్పు, ఒక ఊరట, ఒక నిరాడంబర, నిస్వార్థజీవి, ఒడిదుడుకుల్లో ఆత్మవిశ్వాసం నింపే ఒక ఆపన్నహస్తం, సహన సౌమ్యశీలి, ఒక అన్వేషి, ఒక ఆర్గనైజర్, ఒక సైద్ధాంతిక రాజకీయ వ్యూహకర్త.

రాష్ట్రంలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉండటం గమనించి దానికి సంబందించిన డిజిటల్ ట్రాకింగ్, జియో లొకేషన్, ఫిర్యాదుల స్వీకరణ, బిల్లింగ్ కు సంబందించిన డిజిటల్ మొబైల్ అప్లికేషన్ తయారు చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, సంబంధిత కాంట్రాక్టర్ కు మరియు ప్రభుత్వానికి జవాబు దారి తనం పెరిగే విధంగా తయారు చేసి ప్రభుత్వానికి ఇవ్వాలని అనుకున్నాడు. రోజులు తరబడి ఎంత మంది మంత్రులకు, అధికారులకు చూపించినా కనీస స్పందన లేదు. ప్రభుత్వం వైపు నుంచి పోత్సాహం లేకపోవడమే కాకుండా స్వామి కులం గురించి

తెలుసుకొని కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం మానేశారు. ప్రతిభ కన్నా కులం అనేది చాలా ముఖ్యం అన్నది స్వామి ఆ సమయంలో గ్రహించాడు.

అమరావతిలో కంపెనీ స్థాపించడనికి ఏ ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ నాయకులు సహకరించ లేదు. నాయకుడు ఆత్మగౌరవంతో వ్యవహరిస్తే, అతని వెనుక ఉన్న అధికారులు కూడా గర్వ పాడుతారు. ఆరు నెలలు తిరిగిన తరువాత స్వామికి అసహనంతో అమెరికాకు తిరుగు ప్రయాణము అయ్యాడు.

(2)

స్వామి సేవా కార్యక్రమాలు



అప్పటికే 25 సంవత్సరాలు అమెరికాలో తీరిక లేకుండా ఉండటం వలన స్వామికి ఏదో తీరని వెలితి ఎప్పుడూ ఉండేది. మన దేశానికి తిరిగి రావాలని నిర్ణయం తీసుకున్నాడు.

స్వామి కుటుంబ సభ్యులతో అమెరికా నుంచి భారత దేశానికి తిరిగి వచ్చేశాడు. హైదరాబాదులో అత్యంత విలాసవంతమైన ప్రదేశంలో ఒక విల్లా తనకు నచ్చిన విధంగా నిర్మించుకున్నాడు.

తీరిక దొరికినప్పుడల్లా, ప్రతీ శని ఆదివారాల్లో స్వామి తన స్వగ్రామానికి వెళ్ళి వస్తూ ఉండేవాడు. అదే సమయంలో మన సొంత గ్రామానికి మరియు పరిసర ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను చూసి ఏదో ఒకటి చేయాలని ఒక ట్రస్టు ను తన సతీమణి రాణి పేరుమీద ప్రారంభించాడు.

చిన్నగా తనకు నచ్చిన విధంగా సేవా కార్యక్రమాలు తన సతీమణి చేతుల మీదగా కొనసాగిస్తూ ఉన్నాడు..

(3)


స్వామి తండ్రి పేరు నారాయణ

స్వామి సొంత గ్రామంలో శతాబ్దాల క్రితం నిర్మిచిన వేణుగోపినాధ స్వామి దేవస్థానం ఉంది. ఆ పురాతన దేవస్థానం శిధిలావస్థలో కొన్ని సంవత్సరాలుగా వుంది. దేవస్థానం ప్రభుత్వ దేవాదాయ శాఖా పరిధిలో ఉండటం వలన, ప్రైవేటు వ్యక్తులు ఏమి చేయాలన్నా ప్రభుత్వ అధికారులు మరియు అధికార పార్టీ శాసనసభ్యుల అండ దండలతోనే చేయగలరు.

నారాయణ గారు ఎల్లప్పుడూ దేవస్థానం పునఃప్రతిష్ట గురించి ఎల్లప్పుడూ తపిస్తుండేవాడు. స్థానిక శాసనసభ్యుడు పిట్టల దొర సహాయం అడిగి అడిగి అలసిపోయాడు. నారాయణ గారి సొంత నిధులతో నిర్మించే శక్తి వున్నా స్థానిక శాసన సభ్యుడు పిట్టల దొర సహకరించడం లేదు.

(4)
పిట్టల దొర ఎలాంటి వాడంటే

పిట్టల దొర పేరుకు తగ్గట్టే పాపాల పుట్ట. చిన్న తనం నుంచి తన సొంత గ్రామంలో రాత్రి పూట గంప కింద కోళ్లు దొంగతనం చేసి వాటిని తన పొలం గంపలో దాచి ఒక్కొక్క కోడిని పది రూపాయలకు అమ్ముకొనే వాడు. పిట్టల దొర తండ్రి రాత్రి పూట గ్రామాల్లో గేదెలను దొంగిలించి సంతలో కేరళ కు మాంసం కోసం ఎగుమతి చేసుకొనే దళారులకు అమ్మేసేవాడు.



పిట్టల దొర తండ్రి కొడుకులు ఇలాంటి దొంగ పనులు చేస్తుంటే గ్రామ ప్రజలు వీళ్ళను చీదరించు కోవడం జరుగుతుండేది. ఇది గమనించిన వీళ్ళు సమీపంలోని పక్క జిల్లాలోని పల్నాడు పట్టణానికి మకాం మార్చారు.

మొదట్లో దొంగిలించిన ఒక డొక్కు సైకిల్ మీద పల్నాడు పట్టణంలో పని పాట లేకుండా గాలి తిరుగుడు తిరుగుతుండే వాడు పిట్టల దొర.


పిట్టల దొర ఒక లారీ ఆఫీసులో బాయ్ గా చేరాడు. డబ్బు మీద విపరీతమైన ఆశ ఉండేది. ఒక రోజు లారీ ఆఫీసు యజమానికి గుండె నొప్పి వచ్చింది, ఆ సమయంలో అక్కడే వున్న పిట్టల దొర యజమానికి ఎలాంటి సహాయం చేయకుండా, కనీసం మంచి నీళ్లు కూడా ఇవ్వకుండా యజమాని చనిపోయే వరకు వేచి చూసి, యజమాని మరణం సహజ మరణంగా చెప్పి అందరిని ఒప్పించ గలిగాడు.

లారీల బ్రోకర్ ఆఫీసును తన చేతుల్లోకి తీసుకొని, ఆ షాపు ఎదురుగా ఒక పత్తి కాటా ఏర్పాటు చేశాడు. చిన్నగా గుడ్డి పత్తి వ్యాపారస్తుడిగా అవతారమెత్తాడు. గుడ్డి పత్తిని రైతుల దగ్గర కొని, నాణ్యమైన పత్తిగా చిత్రీకరించి అధికారులను లంచాలతో లోబరుచుకుని వారికి నాణ్యమైన

పత్తి రేటుకు అమ్మేసేవాడు. పిట్టల దొర దోపిడీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పత్తి రైతుల సహకార సంస్థ దివాళా తీసింది.

విచ్చల విడిగా వచ్చిన అక్రమ సంపాదనతో ప్రధాన రాజకీయ పార్టీకి భారీ స్థాయిలో నిధులు ఇచ్చి పల్నాడు నియోజకవర్గ శాసనసభ ఎన్నికలకు సీటు సంపాదించాడు. ఎన్నికలలో విచ్చల విడిగా డబ్బు వెదజల్లి శాసనసభకు ఎన్నికయ్యాడు.

పిట్టలదొర రాత్రి పగలు నల్ల కళ్లద్దాలు పెట్టుకుంటాడు. అతనికి చీకటి అంటే ఇష్టం. మైకు దొరికితే ఆంబోతు లాగా రంకెలు వేస్తాడు. పిట్టల దొర అవినీతి ఆకలికి తను శాసనసభ్యుడిగా ఎన్నికయిన 25 సంవత్సరాలలో కొండవీడు కొండలు కరిగిపోయాయి. 24 గంటలు మైనింగ్ చేసి దోచుకున్నాడు.



పిట్టల దొర ఓ పిసినారి, తన సంపదను పెంచుకోవడమే తప్ప ఎవరికీ పైసా కూడా దానం చేసేవాడు కాదు. పిట్టల దొర తన సొంత పత్తి మిల్లులను తనే తగల బెట్టుకొనేవాడు. అధికారాన్ని ఉపయోగించు కొని ఇన్సూరెన్సు క్లెయిమ్ చేసే గొప్ప మేధావి.

అవసరం లేకపోయినా తన పరపతిని ఉపయోగించి కోట్ల రూపాయలు వ్యాపారస్తుల దగ్గర అప్పు తీసుకుంటాడు, ఒక నెలలో ఇస్తాను అని నమ్మ బలుకుతాడు. ఇప్పటికీ ఒక్కరికి కూడా తీసుకున్న అప్పు తిరిగి ఇచ్చిన సందర్భాలు లేవు. పిట్టల దొర రాజకీయంగా బలవంతుడు కావడంతో బహిరంగంగా చెప్పడానికి ఎవ్వరూ ముందుకు రారు. ఈ విధంగా సుమారు 200 కోట్లు వ్యాపారస్తులకు ఎగ్గొట్టాడు అని వ్యాపార వర్గాలు చెబుతుంటారు.

పిట్టలదొర పదుల కొద్ది దొంగ కంపెనీలు సృష్టించి దాని ద్వారా దొంగ బిల్లులు సృష్టించి కేంద్ర ప్రభుత్వం నుంచి GST డ్రా చేసి సుమారు 50 కోట్ల రూపాయలు దోచుకొన్న తరువాత ఆ దొంగ కంపెనీలను మూసివేయడంలో అందె వేసిన చెయ్యి. దీనికి తన దగ్గర పని చేసే పని వాళ్ళను డ్రైవర్ ల పేర్లను వారికి తెలియకుండానే వాడేస్తుంటుంటాడు.

పిట్టలదొర పల్నాడు నియోజకవర్గంలో శాసనసభ్యుడిగా నాలుగు సార్లు గెలిచాడు. పల్నాడుకు చెందిన ఎంతటి స్థాయి వ్యక్తి అయినా పిట్టలదొరకు తెలియకుండా ఆంధ్రరాష్ట్ర స్థాయిలో ఏ నాయకుడిని కలవడానికి వీలు లేదు. తన సొంత పార్టీ నాయకులను పల్నాడు నియోజక వర్గానికి మాత్రమే పరిమితం చేస్తాడు. ఎవ్వరినీ ఇంకొకరితో కలవనియ్యడు. అతనికి తెలియకుండా కలిసినట్టు తెలిస్తే, వేధింపులు మొదలు పెడతాడు.

పల్నాడు నియోజకవర్గంలో ఉన్న ఒక ఫైనాన్స్ కంపెనీ అధిక వడ్డీ ఆశ చూపి కొన్ని కోట్ల రూపాయలు నెల వారీగా పేద ప్రజల దగ్గర నుంచి వసూళ్లు చేసింది. ఆ ఫైనాన్స్ కంపెనీ యజమానిని పిట్టల దొర బెదిరించి, మీరు అక్రమంగా ప్రజల దగ్గర నుంచి వసూళ్లు చేస్తున్నారు అని ఫైనాన్స్ కంపెనీ మీద నిందలు వేసి, అతి తక్కువ ధరకు వారి దగ్గర వున్న ఆస్తులను బలవంతంగా తన సతీమణి గుండమ్మ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.

పిట్టల దొర బాదుడే బాదుడుకు ఆ ఫైనాన్స్ కంపెనీ దివాళా తీసింది. సామాన్య ప్రజలు నేల నెలా దాచుకొని అధిక వడ్డీ రాబడికి ఆశపడి ఫైనాన్స్ కంపెనీలో కూడబెట్టిన డబ్బు తిరిగి రాకపోవడంతో మూడు కుటుంబాలు ఆత్మహత్య చేసుకొని చనిపోయారు. పిట్టల దొరకు లొంగితే మింగేస్తాడు, లొంగనంటే తొక్కేస్తాడు.

పిట్టల దొర పాలనలో ఒక తరం కలలన్నీ కల్లలు అయ్యాయి.

(5)
పిట్టల దొర సతీమణి గుండమ్మ

ఆమె తలలో పూలు పెట్టుకొని, పిట్టల దొర చెవిలో పూలు పెట్టే రకం. చిన్నప్పుడు తన స్నేహితుల దగ్గర మహిళలు తలలో పెట్టుకొనే పక్క పిన్నీసులు దొగతనం చేసేదంట.

గుండమ్మ అరాచకాలలో గ్రామాల్లో సహజ మరణాలు వుండవు, మరణాలు అన్నీ రాజకీయ హత్యలే. గుండమ్మ గురించి తవ్వే కొద్ది విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తుంటాయి. గుండమ్మ పల్నాడు నియోజకవర్గం మీద పూర్తిగా పట్టు ఉండేది. ఆమె ఏమి చెబితే అది జరగాల్సిందే.

డీ మోనిటైజేషన్ సమయంలో దాచుకున్న అవినీతి సొమ్ము సుమారు రూ.100 కోట్ల రూపాయలు స్థానిక ప్రభుత్వ బ్యాంకులో పాత నోట్ల నుంచి కొత్త నోట్లుగా మార్చమని బ్యాంకు మేనేజర్ ను బెదిరించి మార్పిడి చేసింది. పల్నాడు నియోజకవర్గంలో వేల మంది ప్రజలు బ్యాంకు ముందు పడిగాపులు కాసే వారు. చాలా మంది సామాన్య ప్రజలు దారుణంగా ఇబ్బందులు ఆడుతున్నా గుండమ్మ చెవికి ఎక్కేది కాదు. ఇదే సమయంలో ముగ్గురు వృద్ధులు క్యూ లైన్లో నుంచోలేక, ఔషదాలకు డబ్బులు సమయానికి అందలేక చనిపోయారు. విషయం తెలుసుకున్న బ్యాంకు అధికారులు పల్నాడు బ్యాంకు మేనేజర్ ను సస్పెండ్ చేశారు. గుండమ్మ బ్యాంకు మేనేజరును సహాయం చేస్తానని ఇచ్చిన హామీ నెరవేరక పోవడంతో ఆ బ్యాంకు మాజీ మేనేజర్ ఆత్మహత్య చేసుకున్నాడు.

జాతీయ రహదారుల మీద తన కారు ప్రయాణానికి టోల్ ఫీజు కూడా కట్టేది కాదు గుండమ్మ. గుండమ్మ కారు వస్తుందంటేనే టోల్ గేట్ సిబ్బంది ముందుగానే గేట్ వెత్తేవారు.



భారతదేశంలోనే అతి పెద్ద పొగాకు వ్యాపార సంస్థ పల్నాడు నియోజకవర్గంలో ఉంది. తన అనుచరుల చేత పొగాకు చెక్కులను దొంగతనం చేయించి అమ్ముకుంది.

ఒక పత్రికా విలేకరి గుండమ్మ చేస్తున్న అరాచకాల మీద తన పత్రికలో వరుసగా కధనాలు రాస్తుండటంతో అతనిని అంతమొందించడానికి తన అనుచరులను పురమాయించింది గుండమ్మ. ఆమె అనుచరులు ప్రసాద్ అనే విలేఖరిని చంపేశారు. ఈ వార్తా రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ హత్యకు ప్రేరేపించిన ఆమె కేసులో తన పేరు లేకుండా, ఈ హత్యలో పాల్గొన్న తన అనుచరులను లొంగుబాటు చేయించి వారిని కాపాడి కేసు కొట్టేయించింది.

తన చేతికి మట్టి అంటకుండా జాగ్రత్త పడటంలో ఆమెకు మించిన వారు ఎవ్వరూ ఉండరు. గుండమ్మ అరాచకంతో ప్రజల కడగండ్లు అధికమయ్యాయి.

(6)

గుండమ్మ గూఢచర్యం

రాణి లో కట్టుబొట్టు, ఒర్పు, నేర్పు, చాకచక్యం ఉట్టిపడేది. రాణి ప్రజాకర్షణ చూసి గుండమ్మ ఓర్చుకోలేక పోయేది.



గుండమ్మ గూఢచారి వలయం చాలా పెద్దది. తన సొంత అనుచరులు ఆమె ఇంటి ముందు, ఆమె పార్టీ కార్యాలయం ముందు, పిట్టల దొర క్యాంపు కార్యాలయం ముందు, పల్నాడు నియోజక వర్గంలోని ప్రతి గ్రామం మరియు పల్నాడు పట్టణంలోని ప్రతి వార్డులో ఉంటారు. వీరు ఎప్పుడూ గుండమ్మకు నేరుగా ఫోన్ ద్వారా గాని వాట్స్ ప్ ద్వారా గాని అందుబాటులో ఉంటారు.

పనిలో పనిగా గుండమ్మ గూఢచారులు ఆమె మెప్పు కోసం ఉన్నది లేనిది అంతా కలిపి తన వంట గదిలో జరిగే సమావేశంలో చెబుతారు.

వారు, ఈ రోజు పిట్టల దొర దగ్గరకు ఎంత మంది వచ్చారు? వచ్చిన వాళ్ళు ఎంత మంది లేచి నిలబడ్డారు? ఎంత మంది కుర్చీలో కూర్చున్న వాళ్ళు లేచి నమస్కారం చేశారు? ఈ సమాచారంతో పాటు ఎవరయితే పిట్టల దొర మీద భయం మరియు భక్తి తో ఉంటారో వారికే మాత్రమే పిట్టల దొర దర్శన భాగ్యం ప్రసాదిస్తారు.

తమ సమస్యలు తెలియజేయడానికి వచ్చిన మిగతా నియోజకవర్గ కార్యకర్తలు గాని, నాయకులను ఇంటి గుమ్మం ముందు నుంచో బెడతాడు. వారికి కనీసం కుర్చీలు కూడా వెయ్యరు. తన ఇంటి ముందు ఉన్న కారు ఎక్కుతూ వారిని పలకరిస్తుంటాడు పిట్టల దొర. వారిని భుజం మీద కొడుతూ, వారి వెన్నును చరుస్తూ తాత్కాలిక ఉపశమనం పిట్టల దొర ఇస్తుంటాడు. ఎవరు ఏమి కాదనకుండా చేస్తాను అంటాడు కానీ ఒక్క పని కూడా చెయ్యడు.

(7)
పోరు మొదలయ్యింది ఇలా

నిదానంగా రాణి పల్నాడు నియోజక వర్గంలో చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు సెగ పిట్టల దొరకు తగలడం మొదలయ్యింది. అదే సమయంలో పిట్టల దొర తన అనుచరులకు స్వామి మరియు రాణి కార్యకలాపాలను గమనించమని ఆదేశించాడు. అమెరికాలో వున్న తన సామాజిక వర్గానికి చెందిన NRI లను స్వామి ఆర్థిక పరిస్థితి మరియు స్వామి ఎలాంటి వాడో తెలుసుకొని కంగు తిన్నాడు.

(8)
శునకం

శునకం అనే వ్యక్తి గుండమ్మ దగ్గర గూఢచారిగా పని చేస్తుంటాడు. శునకం అసలు పేరు ఎవ్వరికీ తెలియదు. శునకం తల్లి తండ్రులు చిన్నప్పుడే చనిపోవడం వలన, అతను చిన్నప్పటి నుంచి అక్కడ ఇక్కడా అడుక్కు తింటూ బ్రతికేవాడు. కొండవీడు గ్రామంలో ఉన్న ఒక దేవాలయం ముందు ఒక ప్లేటు పట్టుకొని అడుక్కొనేవాడు. గుండమ్మ అప్పుడప్పుడు ఆ దేవాలయానికి వస్తూ పోతూ ఉండే సమయంలో గుండమ్మ కంటికి కనబడతాడు. ఆ తరువాత గుండమ్మ ఆమె ఇంట్లో పాచి పనికి పెట్టుకుంది. ఆ తరువాత శునకం గుండమ్మ దగ్గర తన విశ్వాసాన్ని నిరూపించుకొని దిన దినాభివృద్ధి చెందాడు.

పెగ్గు మద్యం పోపిస్తే ఏ పని అయినా చేసేవాడు. శునకానికి మంచి చెడు అనేవి ఏమీ ఉండవు. శునకం డబ్బు కన్నా మద్యానికే ప్రాధాన్యత ఇస్తాడు. నమ్మిన బంటు లాగా ఉంటాడని స్థానిక ప్రజలు ముద్దుగా శునకం అని పిలుస్తుంటారు అని అందరూ అనుకునేవారు. కొంతమంది శునకం ను మెంటల్ శునకం అంటే పిచ్చి కుక్క అని పిలుస్తుండేవారు. బయట ప్రపంచంలో ఎలా వున్నా శునకం గుండమ్మకు నమ్మిన బంటు.



కుక్కలలో వుండే, జంతువుల తాలూక లక్షణాలు ఈ శునకంలో కూడా ఉంటాయి. ప్రతి రోజూ మందు త్రాగి ప్యాంట్లో మూత్ర విసర్జన చేయడం, ప్రతి రోజూ రాత్రి

మందు పార్టీలో చాలా చీదరగా ప్రవర్తిస్తుంటాడు. శునకం స్నేహితులు ఒక ప్రక్క చీదరించు కుంటారు మరోప్రక్క శునకం అంటే కొంచం భయం, ఎందుకంటే శునకం గుండమ్మ నమ్మిన అనుచరుడు. అక్రమాలకు దందాలకు నిలువెత్తు రూపం. గుండమ్మను కుక్కలాగా కాపలా కాస్తుంటాడు శునకం.

పగలు మంచి తెల్ల చొక్కా మరియు ప్యాంటు వేసుకుంటాడు. శునకం కూడా కొండవీడు గ్రామానికి చెందిన వాడు కావడంతో రాణి కుటుంబానికి చాలా దగ్గరగా ఉండేవాడు. ఆరోగ్యం చెడిపోయి ఆసుపత్రి ICU లో శునకం చావు బ్రతుకుల్లో ఉన్నప్పుడు, వైద్యులతో మాట్లాడి లక్షల రూపాయలు వెచ్చించి స్వామి శునకాన్ని కాపాడటం జరిగింది. కనిపించినప్పుడల్లా ఏడుపు మొహంతో స్వామితో వినయంగా ఉంటాడు.

ఏ వీధిలో చూసినా శునకం కనిపిస్తాడు. అతను చేసే వింత చేష్టలకు కొంతమంది శునకం ను ఊర కుక్క అని సంబోధిస్తుంటారు. ప్రజల తిట్లూ శాపనార్ధాలే శునకం కు దక్కిన ఆస్థి పాస్తులు.

(9)
గుండమ్మ ప్రతీకారం

చెల్లుబాటు, జరుగుబాటు ఉన్నవాళ్లు తమకు తామే కొత్త సూత్రాలు, కొత్త నీతులు ప్రచారం లోకి తెస్తారు. పిట్టల దొర అనుచరులు రోజూ స్వామి చేసే కార్యక్రమాలతో పాటు ఉన్నది లేనిది కలిపి శునకం అనే పేరు గల గుండమ్మ ప్రధాన అనుచరుడు రోజూ వంటగదిలో సమావేశమై చాడీలు చెబుతూ ఉండే వాడు.



రాణి అంటే ప్రతి మనిషికీ పల్నాడు నియోజకవర్గంలో అందరికీ తెలియక పోయినా, నియోజకవర్గంలో సమస్యలకు ఆమె తెలుసు. ప్రజల సమస్యలు ఎక్కడుంటే ఆమె అక్కడ ఉండేవారు.. దిక్కూ మొక్కూ లేని జనానికి ఆమె పెద్ద దిక్కుగా అండగా నిలపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, సేవే ధ్యేయంగా ప్రజల పక్షం వహించారు. పల్నాడు నియోజకవర్గంలో ఎక్కువ శాతం నిరుద్యోగం ఉండటంతో, వారికి అధునాతన కంప్యూటర్ టెక్నాలజీ నేర్పించి కుటుంబానికి ఒక్కరికైనా సహాయం చేయాలని స్వామి నిర్ణయం తీసుకున్నాడు . దానికి సంబందించిన ఒక software ట్రైనింగ్ సెంటర్

ను పల్నాడు పట్టణంలో నెలకొల్పాలని భావించి పట్టణం మధ్యలో ఉన్న తన సొంత భవనాన్ని దానికి తగట్టుగా తీర్చి దిద్దాడు. ఈ విషయం శునకం ద్వారా తెలుసుకున్న గుండమ్మ ట్రైనింగ్ సెంటర్ కు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకుంది.

శునకం చెప్పే చాడీలు రోజూ వింటున్న గుండమ్మ, రాణి చేసే సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం, తన దగ్గరకు వచ్చిన పార్టీ కార్యకర్తలపై విషం కక్కడం మొదలు పెట్టింది. ప్రజలను రాణి నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొన కుండా చేయడం, రాణి నిర్వహించే స్వచ్ఛంద కార్యక్రమాలకు తయారు చేయించిన ఫ్లెక్సీ లను ముందు రోజ రాత్రి పీకేయించడం. అడిగిన వాళ్ళ మీద తప్పుడు పోలీసు కేసులు పెట్టించడం తరచూ చేస్తున్నది.

రాణి సభలకు ఎవరన్నా హాజరు అయితే, వారికి ప్రభుత్వ పధకాలు తీసేపించేది. పేద ప్రజలు గుండమ్మ ఇంటికి వచ్చి ఎంత బ్రతిమ లాడిన క్షమించేది కాదు. పేదవాళ్ల మీద గుండమ్మకు ఎలాంటి జాలి ఉండదు. పేదవాళ్ల మీద కనికరం అస్సలు చూపించదు.

రాణి తన సేవా కార్యక్రమాలు వుధ్రుతం చేయడంతో, రాణి సభలకు ఎవరయినా హాజరు అయితే, వారి వ్యాపారాలను మూయించేది.

ఏలిన వారి సిద్ధాంతం ప్రకారం .. సామాన్యులకు శ్రమ పడే శరీరం తప్ప-ఆలోచించే బుర్రా, మనసూ ఉండవు. ఉన్నా వాటిలో సొంత భావాలు ఉండకూడదు. ఇలా పాలక వర్గాలు అనుకుంటూ ఉండటం వల్లే- వారు ఏళ్ల తరబడి ప్రజల మనోభావాలను తీవ్రాతి తీవ్రంగా, ఘోరాతి ఘోరంగా దెబ్బ తీస్తూనే ఉన్నారు. గాయపరుస్తూనే ఉన్నారు.

ఒక రోజ శాసనసభ్యుడు పిట్టల దొర స్వామి నాన్న గారైన నారాయణను త్వరగా కలవమని హుకుం జారీ చేశాడు. నారాయణ వెంటనే పిట్టల దొర నివాసానికి చేరుకున్నాడు. నారాయణ పిట్టల దొర ఇంటికి వచ్చాడని ఇంటి లోపల ఉన్న పిట్టల దొరకు సమాచారం పంపినా, పిట్టల దొర తన ఇంట్లోకి అనుమతి ఇవ్వలేదు. కొంత సేపు బయట ఆగమని తన గన్ మెన్ల కు చెప్పాడు.

మంత్రి పిట్టల దొర ఇంటి ముందు నిలుచున్న నారాయణ ను ఇంటి నుంచి బయటకు వెళుతూ చూసిన పిట్టల దొర అక్కడ వున్న 100 మందికి పైగా వున్న ప్రజల మధ్యలో నారాయణను బెదిరింపు స్వరంతో, ఏమిటి నారాయణ? నాకు మీ పిల్లల పద్దతి నచ్చలేదు, నా నియోజకవర్గంలో నా అనుమతి లేకుండా సేవా కార్యక్రమాలు మొదలుపెట్టారు.

వాళ్లకు తెలియక పొతే, నా అనుమతి లేకుండా ఏమీ చేయకూడదని నీవు చెప్పలేదా? నివ్వు చెప్పు.. మీ కుటుంబ సభ్యులను పిలిపించి నా దగ్గరకు తీసుకొని రా రేపు సాయంత్రం. నేను కూడా వాళ్లను గట్టిగా మందలిస్తాను అని కళ్ళు ఉరిమి మరీ చెప్పాడు పిట్టల దొర.

వయస్సులో, ఆస్థిలో, అంతస్తులో, పలుకుబడిలో పెద్ద అయిన నారాయణను 100 మంది సమక్షంలో చులకనగా మాట్లాడటం, ఏక వచనంతో సంబోధించడం, మందలించం సహించలేని నారాయణ కూడా మంత్రికి ఎదురు తిరిగి గట్టిగా సమాధానం చెప్పాడు. మా పిల్లలకూ చాలా మంది తెలుసు, మీకు ఏమి చెయ్యాలని అనిపిస్తే అది చేయండి..మీ ఇష్టం అని అక్కడి నుంచి నారాయణ వెళ్లి పోయాడు.

ఒకప్పుడు పిట్టల దొర ఆఫీసు బాయ్ గా లారీ ఆఫీసులో పని చేసేటప్పుడు, నారాయణ గారికి టీ మరియు కాఫీలు అందించేవాడు. పిట్టల దొర శాసనసభ్యుడు కావడంతో నారాయణ గారు మర్యాద ఇచ్చి పుచ్చుకొనే వాడు.

బయటకు కనపడవు కానీ, ఎక్కువసార్లు గాయపడే సరంజామాలో 'మనోభావాలు' ప్రథమ స్థానంలో ఉంటాయి. కైకేయి మనోభావాలు గాయపడ్డం చేతనే రాముడికి వనవాసం. శూర్పనఖ మనోభావాలకు, మర్యాదకు అగౌరవం కలగటం వల్లే సీతాపహరణం, తరువాత రామరావణ యుద్ధం. భారతంలో పాంచాలి మనోభావాలు దారుణంగా దెబ్బ తిన్న కారణంగానే- తరువాతి కాలంలో కురుక్షేత్ర సమరం. ఇత్యాది అనేక ఉదంతాల సాక్షిగా స్పష్టంగా తేలే సంగతి ఏమంటే- మనోభావాలు మహా బలమైనవి. అవి ఒక్కసారి దెబ్బ తిన్నాయంటే- తిరిగి తేరుకోవటానికి చాలా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.



పిట్టల దొర దీర్ఘకాలం ప్రత్యక్ష రాజకీయాలలో ఉండటం వలన, ప్రజలంతా తనతోనే ఉన్నారనీ, తాను ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందన్న భావన ఆయన తలకెక్కింది. రాజకీయాలలో హత్యలు ఉండవు, ఆత్మ హత్యలే ఉంటాయి అని అంటారు. పిట్టల దొర కూడా గోటితో పోయేవాటిని గొడ్డలి దాకా తెచ్చుకుంటూ తనకు తానే నష్టం చేసుకుంటున్నాడు. ఎవరినైనా పూర్తిగా పారేసుకోకూడదు, వడగట్టి వాడుకోవాలి అన్న సంగతి అధికార మధంతో మరచి పోయాడు పిట్టల దొర.

జరిగిన విషయాన్ని నారాయణ తన కుమారుడు స్వామితో మరియు కోడలు రాణి తో పంచుకున్నాడు. నారాయణ కుమారులందరూ కాన్ఫరెన్స్ కాల్ పెట్టుకొని, ఇది చాలా దారుణం. ఈ రాజకీయ నాయకులు మనల్ని సొంత ఊళ్లోనే ప్రశాంతంగా బ్రతకనీయడం లేదు. మనమెవ్వరో తెలియని దేశం అమెరికాలో మనకు నచ్చినట్టుగా వ్యాపారము, సేవా కార్యక్రమాలు

చేసుకోగలుగుతున్నాము.

పిట్టల దొర మరియు అయన సతీమణిది ఈ పల్నాడు కాదు ఈ ఊరులో కనీసం పుట్టలేదు, కనీసం ఈ ఊర్లో చదువుకోనూ లేదు. ఈ రోజుకు ఈ ఊరిలో అయన బంధువులు గాని రక్త సంబంధీకులు గాని మూడు కుటుంబాలకు మించి లేరు. మన ఊరుకి బ్రతకడానికి వచ్చి, మన ఊర్లో మనం ఏసొంత పని చేసుకోవాలన్నా ఆయన అనుమతి కావాలా ?

మనము సేవ చేస్తామంటే వాళ్ళు సంతోషంగా ఆహ్వానిస్తారు. మన సొంత ఊళ్ళో మనకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఈ సంస్కృతి మారాలి, మనమే మార్చాలి అని స్వామి నిర్ణయం తీసుకున్నాడు. కానీ, ఎప్పటి కన్నా ఆ దెబ్బలకు, గాయాలకు ఓ గుణపాఠం చెప్పక తప్పదు. గాయపడ్డవాళ్లం తిరిగి చెల్లించకపోతే- చరిత్ర అన్యాయమై పోదూ!

అదే సమయంలో తండ్రి నారాయణ కూడా తనకు ఇష్టమైన వేణుగోపినాధ స్వామి దేవస్థానం గురించి పిట్టల దొర సహాయ నిరాకరణ గురించి తన కుమారుడుకు మరియు కోడలకు చెప్పినాడు. ఈ విషయం విన్న మరు క్షణం కోపంతో స్వామి రగిలి పోయాడు. ఇక వెనుకడుగు వేయకూడదని నిశ్చయించుకున్నాడు.

ఆ మరునాడు కొండవీడు గ్రామంలో డిసెంబర్ 31 రాత్రి ఎప్పటిలాగే స్వామి తన స్నేహితులతో పార్టీ ఏర్పాటు చేశాడు. శునకం చారేసిన సమాచారంతో పిట్టల దొర, ఆయనకు సన్నిహితులైన కొంతమంది స్వామి బంధువులను పిలిపించి వారికి కొంత డబ్బు ఇచ్చి, ఈ రోజు జరిగే పార్టీలో గలబా సృష్టించి స్వామి కుటుంబం మీద దాడి చేయమని పురమాయించాడు.

పిట్టల దొర ఆదేశాల మేరకు కొండవీడు గ్రామంలో నూతన సంవత్సర వేడుకలలో పిట్టల దొర అనుచరులు విధ్వంసం సృష్టించి స్వామి తమ్ముడి మీద దారుణంగా దాడి చేసి గాయ పరిచారు. స్వామి తన అనుచరులతో పల్నాడు పోలీసు స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేసినా, పిట్టల దొర ఆదేశాల మేరకు పోలీసులు కేసు తీసుకోలేదు.

ఆ రాత్రంతా స్వామి తమ్ముడికి ఆసుపత్రి లో చికిత్స చేయించి తాత్కాలికంగా కోలుకునే సరికి జనవరి 1 న తొమ్మిది గంటలు అయ్యింది. పిట్టల దొర కావాలని గలాటా మరియు దాడి చేయించాడని తన స్నేహితుల ద్వారా తెలుసుకున్న స్వామి, కోపంతో ఆసుపత్రి నుంచి నేరుగా 10 మంది అనుచరులతో నడక ప్రారంభించి పిట్టల దొర నివాసానికి చేరుకొనే సరికి 500 మంది అయ్యారు.

పిట్టల దొర ఇంటి ముందు తన సెక్యూరిటీ సిబ్బంది ఆపడానికి ప్రయత్నించినా ఆగకుండా స్వామి పిట్టల దొర ఇంటి లోపలికి వెళ్లి పిట్టల దొర చొక్కా కాలర్ పట్టుకొని, నీ అంతు తెలుస్తా, నిన్ను ఓడిస్తా నీవు ఏమి చేసుకుంటావో అది చేసుకో అని హెచ్చరించాడు. సమీపంలో వున్న పెద్ద మనుషులు సర్ది చెప్పడంతో స్వామి తన అనుచరులతో వెనుతిరిగారు. వేంటనే తేరుకున్న పిట్టల

దొర సెక్యూరిటీ వారందరినీ అక్కడ నుంచి బయటకు పంపేశారు.

నూతన సంవత్సరం కావడం, మంత్రి హోదాలో వున్న పిట్టల దొర కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి అప్పటికే సుమారు వెయ్యి మంది పిట్టల దొర ఇంటి ముందు వేచి ఉన్నారు. అక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ కంగుతున్నారు. పిట్టల దొర మొహం మాడ్చుకొని ఆ రోజు నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నాడు. ఎలాగయినా స్వామి కుటుంబాన్ని నియంత్రించాలని కుట్ర పూరిత ఆలోచనలకు పదును పెట్టాడు.

(10)
ఎన్నికల సంగ్రామం మొదలు

రాణీ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పల్నాడు నియోజక వర్గం నుంచి పోటీకి ప్రధాన పార్టీల దగ్గర టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్నది అన్న వార్తా వైరల్ అయ్యింది. ఈ సమాచారం తెలుసుకున్న గుండమ్మ కు గుబులు మొదలయ్యింది.

పిట్టల దొర సతీమణి గుండమ్మ రోజా తన ఇంట్లో భర్త పిట్టల దొరతో గొడవ మొదలు పెట్టింది. రాణీ మీద పోటీకి సిద్ధమయ్యింది. రాణీ మీద గెలవటం చాలా సులువు అని గుండమ్మ అంచనా. అదే తడువుగా భర్త పిట్టల దొరుకు ఎసరు పెట్టి ఎలాగైనా అసెంబ్లీలో అడుగు పెట్టాలనేది గుండమ్మ ఆశ.

కాకపోతే గుండమ్మ కు నియోజకవర్గంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఉంది. బాగా దురుసుగా ప్రవర్తిస్తుందని, చిన్నా పెద్దా, మనా తనా లేకుండా ప్రవర్తిస్తుందని ప్రజలలో నానుడి. గుండమ్మ పేరు చెబితేనే పల్నాడు ప్రజలు హడలి పోతారు.

గుండమ్మ కనుక పోటీ చేస్తే రాణీ గెలుపు సులువు అవుతుందని రాణీ ఆశ. రాజకీయ మనుగడ ఎప్పుడూ బలం ఆధారంగా సాగుతుంది.

(11)
రాజకీయ వ్యూహం

స్వామిలో తెగింపు ఎక్కువ. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి స్వామి నిర్ణయించుకున్నాడు. మేధావుల మౌనం దేశానికి శాపం' అనే మాట అక్షర సత్యం. ఎప్పుడో ఎవరో గొంతు నుండి వెలువడిన ఈ సత్యం నేటి వ్యవస్థపై అనేక ప్రశ్నలు సంధిస్తున్నది. పుట్టిన నేలపై అభిమానంతో ముందుకుసాగాడు.

దీన్ని ఎలా అమలులో పెట్టాలి అనే దాన్ని తన సోదరులతో, కొంత మంది బందు

మిత్రులతో చర్చించడం మొదలు పెట్టాడు. ఒకానొక సమయంలో స్వామి మాట్లాడుతూ, ఊహలు ఎప్పుడూ వాస్తవాలకు భిన్నంగానే ఉంటాయి. కలలు కనే రాజకీయాలు కాదు, ప్రజల సాకారం చేసే రాజకీయాలే ఇప్పుడు కావలిసింది.

స్వామి కి వున్న సమస్య ఏమిటంటే, పల్నాడు నియోజక వర్గంలో పోటీ చేసి శాసనసభకు ఎన్నిక కావాలంటే స్థానిక ప్రజలకు స్వామి కుటుంబం గురించి పెద్దగా ప్రజలకు తెలియదు. పల్నాడు నియోజక వర్గంలో కొంత మంది అవకాశ వాదులు, రాణి దగ్గర చాలా డబ్బు ఉంది, విదేశాలలో చాలా డబ్బు సంపాదించింది, అనే ఉద్దేశంతో చందాల కోసం రాణీ దగ్గరకు వచ్చి అడిగి తీసుకోవడం మొదలు పెట్టారు.



కొందరు అయితే రాణిని ఒక ATM గా భావించేవారు. రాణీ వివిధ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను ఆకట్టుకొనే విధంగా మాట్లాడటం. ఈ క్రమంలో ప్రజలలో రాణీకి మంచి క్రేజ రావడం మొదలయ్యింది.

స్వామి చిన్నగా అధికార పార్టీలో మరియు ప్రతిపక్ష పార్టీల అదిష్టానాలతో తన వ్యూహాన్ని అమలు పరచడం మొదలు పెట్టాడు. అధికార పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు రాణీ కి పార్లమెంటు సీటు ఇస్తామన్నారు. దీనికి పిట్టల దొర కూడా ఇష్టం లేక పోయినా మద్దతు పలికాడు. ఎందుకంటే రాణీ తనతో ఉంటే పిట్టల దొరకు వచ్చే ఎన్నికలలో గెలుపు సులువుగా ఉంటదనేది ఆయన అంచనా. అంతే కాకుండా తన ఎన్నికల ఖర్చు కూడా రాణి భరించే విధంగా చేయొచ్చు అనే ఆశ.

స్వామికి మాత్రం పిట్టల దొర ను ఎట్టి పరిస్థిలో ఓడించాలని నిర్ణయించుకున్నాడు. స్వామి అధికార పార్టీ నాయకులతో పల్నాడు నియోజకవర్గంలో పిట్టల దొర కు బదులు రాణీ కి సీటు ఇవ్వమని అడిగాడు. సిట్టింగ్ శాసనసభ్యుడైన పిట్టల ను మార్చడం ఎట్టి పరిస్థితుల్లో కుదరదని అధికార పార్టీ నాయకులు చెప్పడం జరిగింది.

మన దేశ రాజ్యాంగ నిర్మాత జన్మదినం రావడంతో, రాణి భారి స్థాయిలో పేదలకు అన్నదానం తన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసింది. శునకం ద్వారా ఏర్పాట్లు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న గుండమ్మ, మొదట్లో ఇది ఒక చిన్న విషయంగా వదిలేసింది. రాజ్యాంగ నిర్మాత జన్మదినం రోజ వచ్చే సరికి రాణి ఏర్పాటు చేసిన ఈ భారీ అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన వచ్చి వేల మంది పల్నాడు ప్రజలు హాజరయ్యారు. వెంటనే గుండమ్మ గుండాలు మరియు పోలీసు అధికారులు అందరూ ఆ అన్నదానం కోసం ఏర్పాటు చేసిన టెంట్లు

రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని పీకేశారు. ఆ ప్రాంతానికి వచ్చిన ప్రజలను భయ భ్రాంతులకు గురి చేశారు.

జరుగుతున్న విషయాలను గమనించిన స్వామి, పిట్టల దొర మీద పోటీచేయడానికి రాష్ట్రంలో వున్న ప్రధాన పార్టీలు సీటు ఇవ్వక పోతే, ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేసి పిట్టల దొరను ఓడించాలి అనే నిర్ణయం తీసుకొని దానికి సంబందించిన ఏర్పాట్లు చేసుకోవడం మొదలు పెట్టాడు.

అదే సమయంలో ప్రతిపక్ష పార్టీ నుంచి పిలుపు వచ్చింది, మేము గత 25 ఏళ్లుగా పల్నాడు లో పాతుకు పోయిన పిట్టల దొరను ఎట్టి పరిస్థితిలో నైనా ఓడించాలి అని నిర్ణయం తీసుకున్నాం. మేము బాగా బలమయిన అబ్యర్థి కోసం వెతుకుతున్నాము. మీకు పల్నాడు నియోజకవర్గంలో పోటీ చేసే సత్తా మరియు పిట్టల దొరను, గుండమ్మను ఎదుర్కొనగలిగిన సామర్థ్యం ఉందని మా పార్టీ సర్వేలో తేలింది అని తెలియజేసారు.

మేము మీకు శాసనసభ సీటు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. రాణీ పల్నాడు నుంచి పోటీచేయడానికి సిద్దమేనా? అని ప్రతిపక్షం లోని రాష్ట్ర స్థాయి నాయకుడు హైద్రాబాద్ లో స్వామితో రహస్య సమావేశం వేర్పాటు చేసి దానికి స్వామి తన సమ్మతిని అడిగాడు. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా స్వామి తన సమ్మతిని తెలియజేశాడు.

రాణీ కొత్త పార్టీ లో చేరడానికి రంగం సిద్ధమయ్యింది. పల్నాడు నియోజకవర్గంలో ఈ విషయం దావానంలా వ్యాపించింది. ఆ మరునాడు పార్టీ అధ్యక్షుడిని కలసి అతని సమక్షంలో ప్రతిపక్ష పార్టీలో చేరింది. పల్నాడు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎవ్వరికీ సాద్యం కాని ఘనతను రాణీ సాధించింది.

రాణీ కుటుంబం పక్కా వ్యూహంతో అంచనాలతో కసితో చిన్నగా స్థానిక సొంత పార్టీ నాయకత్వంలో మంచి పట్టు సాధించింది. ప్రతి రోజు ఒక గ్రామం వెళ్లి ఆ గ్రామంలో వున్న సమస్యల మీద మంత్రి పిట్టల దొరను నిలదీయడం మొదలు పెట్టింది. ప్రజలు నీరాజనాలు అందించారు. కారణం ప్రధాన పార్టీలు ఎప్పుడూ ఇప్పటి వరకు పెత్తం దారి సామజిక వర్గానికి మాత్రమే ఎన్నికలలో పోటీ చేయడానికి సీటు ఇచ్చేవారు.

పల్నాడు నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటి సారి ఒక మహిళకు అంతేగాక ఒక బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తికి ఎన్నికలలో ఒక బలమైన రాజకీయ నాయకుడి మీద పోటీ చేయడానికి సీటు ఇవ్వడం అనేది ఆంధ్ర రాష్ట్రంలో వార్తా మీడియాలో మోత మోగింది.

సాధారణంగా కొందరు నియంతృత్వానికి లొంగుతారు. మరి కొందరు ఎదురు తిరుగుతారు. ఆంక్షలు పెరుగుతున్న కొలది వారి పోరాటం మరింత బలపడుతుంది. అలాంటి వ్యక్తే రాణి.

(12)

విదేశీ ముద్ర

పిట్టల దొర రాణీ మీద విదేశీ ముద్ర వేయాలని వింత పోకడలు ప్రచారంలో పెట్టాడు. ఎన్నికలలో గెలిస్తే విదేశాలకు పోతారు అని, రాణికి ఓటు వేసి ఓటు మురగ పెట్టుకోవద్దని ప్రచారం ఉధృతం చేశాడు. పల్నాడు ప్రజల మెదళ్లలో విష బీజాలు నాటటం మొదలెట్టాడు పిట్టల దొర. మరో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, ఈ ఎన్నికల తరువాత రాణి కుటుంబ సభ్యుల మీద కేసులు పెట్టి కటకటాలు వెనక్కు నెట్టిస్తా అని తీవ్ర హెచ్చరిక చేశాడు.

(13)

ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారంలో భాగంగా, రాణీ పేరు మీద మంచి పాట మరియు అతి ఖరీదైన ప్రచార రథం మరియు బలమైన సోషల్ మీడియా ఇలా అన్ని ఏర్పాట్లు చక చకా చేయించుకున్నారు. రాణీ పేరుతో రాసిన పాట పల్నాడు నియోజకవర్గం మోత మ్రోగింది, ఉర్రూత లూగించింది, చివరకు ప్రజలు రింగ్ టోన్ గా మార్చేసుకున్నారు. పల్నాడు ప్రజల నాల్కలపై నర్తించే పాటగా మారింది.

రాణీ ప్రచార రథం ఎప్పుడూ చూడనట్టుగా ప్రజలు వచ్చి చూడటం మొదలు పెట్టారు. సోషల్ మీడియా టీమ్ రాణీ ప్రసంగాలను ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించారు. రాణీ పార్టీ ఆఫీసు ఒక కార్పొరేటు ఆఫీసుగా తీర్చి దిద్దారు. పల్నాడు నియోజకవర్గం సెంటరులో సెంట్రల్ AC తో తీర్చి దిద్దారు. ఎండలు మండి పోయడంతో పార్టీ అభిమానులు సరదాగా ఆఫీసులో కూర్చొని సేద తీర్చుకోవడం మొదలు పెట్టారు.

(14)

దొంగ ఓట్లు

మంత్రి పిట్టల దొర తన అధికార యంత్రంగాన్ని దుర్వినియోగం చేస్తూ దొంగ ఓట్లు రాయించడం మొదలు పెట్టాడు. అతని పరివారం బరి తెగించారు. రాణీ పార్టీ మద్దతుదార్లని భావించిన వారి ఓట్లు తొలగించి ఇష్టానుసారం వ్యవహరించారు. పల్నాడు ఓటర్ల జాబితా కలుషితం చేశాడు పిట్టల దొర. ఓట్ల తొలగింపుపై పరస్పర ఆరోపణలకు, పోలీసు కేసులకు, భౌతిక దాడులకు దిగడంతో పల్నాడు నియోజకవర్గం వేడెక్కినది. ఎన్నికలు జరిగిన ప్రతి సారి పిట్టల దొర పల్నాడు నియోజక వర్గంలో కనీసం 20 గ్రామాల్లో వన్ సైడ్ రిగ్గింగ్ చేసుకుంటాడు.

ప్రత్యర్థి పార్టీ ఏజంట్లను బెదిరిస్తున్నాడు అవసరమయితే అధికంగా డబ్బు ఇచ్చి ఏజెంట్లను కొనేస్తున్నాడు. ఎన్నికలలో ఎలాగయినా గెలవాలనే పట్టుదల ఎక్కువ. గుండమ్మ సోదరుడి ఆధ్వరంలో ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపరచు కోవడానికి డబ్బును విచ్చల విడిగా

వెదజల్లుతున్నాడు. ఎన్నికలకు రెండు రోజుల ముందు ఓటర్లకు రెండు విడతలుగా డబ్బులు పంచే సంప్రదాయం పిట్టల దొర సొంతం..

(15)
ఎన్నికల తుది ప్రచారం



రాణి నియోజకవర్గ సమస్యల మీద గళ మెత్తింది. సమానత్వం కోసం సమరభేరి మోగించింది. రాణి చేసే ఉపన్యాసాలు ప్రజలందరినీ ఆకట్టుకునేవి. ఇది మంచి చెడుల మధ్య జరుగుతున్న పోరాటం. ప్రజాస్వామ్యం కోసం జరుగుతున్న పోరాటం అని ప్రజలకు తెలియ జెప్పేది.

ఈ ఎన్నికలలో గెలవడం సులభం కాదని రాణికి తెలుసు. కానీ చివరకు మంచే గెలుస్తుందని ఆమెకు నమ్మకం. తన పార్టీ కార్యకర్తలు మరియు రాణి....భయం, ఆక్షలు, వేధింపులు తట్టుకుంటూ ధైర్యం నూరి పోస్తూ.. తను కూడా ధైర్యంగా వుంటూ ముందుకు సాగుతుంది. ప్రజల్లో చైతన్య స్ఫూర్తి రగిలించింది.

పిట్టల దొర కుటుంబ రాజకీయాల నుంచి పల్నాడు నియోజకవర్గానికి విముక్తి కలగాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చింది. పిట్టల దొర కుటుంబం పల్నాడు నియోజక వర్గానికి శాపంగా మారిందని ఆరోపించింది.

(16)
పిట్టల దొర వేట మొదలుపెట్టాడు

తన అనుచరుల చేత రోజుకో వివాదం సృష్టిస్తున్నాడు. కానీ పిట్టల దొరకు గుండమ్మ గండం వున్నదని తెలుసు. ఎన్నికల ప్రసంగాలలో పిట్టల దొర స్వరం మారింది. పిట్టల దొర తన అనుచరులను రాణీ ఆఫీసుల్లో పురమాయించాడు. వాళ్ళు ఇచ్చిన ఎంగిలి సమాచారాన్ని మహాప్రసాదం అనుకునే వాడు.

రాణి వంట గదిలో వున్న వంట మనిషికి కూడా డబ్బు ఎర వేశాడు పిట్టల దొర. రాణి పార్టీ కార్యాలయంలో కూడా పిట్టల దొర సొంత మనుషులను చొప్పించాడు. వారి ద్వారా ప్రతీ క్షణం రాణీ కదలికలు పసిగట్టే వాడు. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అనే పరిస్థితి తెచ్చాడు.

రాణీ టీము పిట్టల దొర కు ఏ మాత్రం అవకాశ మీయ రాదన్న రీతిలో చెలరేగింది. బహిరంగ సభల్లో పిట్టల దొర మీద రాణీ వేసే పంచ్ లు మందుపర్లా పేలుతున్నాయి. రాణీ కుటుంబం మీద కఠినంగా, మొండిగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకోవడం వలన రాజకీయంగా నష్టం మొదలయ్యింది. రాణి ఎన్నికల ప్రచార చేస్తున్నప్పు డల్లా పిట్టల దొర అనుచరులు అడ్డంకులు సృష్టించడం రోజ వారి కార్యక్రమంగా మారింది.

కొన్ని పదుల సంవత్సరాల క్రితం రాణి తాతయ్య గారు, తను పల్నాడు మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిచిన సమయంలో ఆ వార్డులో ప్రజల సౌకర్యార్థం ఒక ఎకరం భూమిని పార్కు కోసం మున్సిపాల్టీ కి దానం చేశారు. ఆ సమయంలో ఆ పార్కు ను మున్సిపల్ కౌన్సిల్ రాణి తాతయ్య గారి పేరు మీద నామకరణం చేశారు. అయన మనుమరాలు రాణి ఎన్నికలలో పోటీ చేయడంతో దానికి ప్రతీకారంగా మున్సిపాల్టీ అత్యవసర సమావేశం నిర్వహించి రాణి తాతయ్య గారి పేరు రద్దు చేసి పిట్టల దొర పేరు మీద పార్కు కు నామకరణం చేసుకున్నాడు.

అదే సమయంలో రాణి స్వగ్రామం అయిన కొండవీడు గ్రామంలో వున్న రామాలయం భూమికి పిట్టల దొర వనంగా మున్సిపల్ తీర్మానం చేయించుకున్నాడు. దేముడి భూమికి పిట్టల దొర పేరు పెట్టుకోవడంతో ప్రజలు ఆశ్చర్య పోయారు. ఇది ఒక వింత!

హైద్రాబాద్ కు చెందిన ఒక పెద్ద సంస్థ రోల్డ్ గోల్డ్ ఆభరణాల భారీ ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. మహిళ కావడంతో దీని ప్రారంభోత్సవానికి రాణి ని ముఖ్య అతిధిగా ఆహ్వానించి రాణి చేత ప్రారంభోత్సవం చేయించారు. అంతే, ఆ రోజ సాయంత్రం పిట్టల దొర ఆ ప్రదర్శనను మూసేపించాడు.

(17)
ఎన్నికల నామినేషన్

పిట్టల దొర ఎన్నికల నామినేషన్ చాలా చప్పగా జరిగింది. రాణీ నామినేషన్ కు కనీసం 45 వేల మంది వచ్చారని అంచనా. పల్నాడు రోడ్లు కిత కిత లాడాయి, పల్నాడు నియోజక వర్గంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. 10 కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ స్థంభించింది. వేలాది మంది రాజకీయాలకు దూరంగా వున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు నామినేషన్ ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

కొన్ని దశాబ్దాల తరువాత పల్నాడు నియోజకవర్గానికి పిట్టల దొరను ఢీ కొట్టే సరయిన నాయకత్వం వచ్చింది. రాణిని ఎలాగయినా గెలిపించాలి అనే పట్టుదల పల్నాడు నియోజకవర్గంలో బలంగా ఉంది.

పిట్టల దొర కు ఎన్నికల ప్రచారంలో ఎలాంటి అవకాశమియ్య రాదన్న రీతిలో రాణీ టీమ్ చెలరేగింది. ప్రచారం సాగే కొలది పిట్టల దొర ను ఊపిరాడనీయలేదు. స్వామి ప్రతి పనికి ఒక టీమ్

ను తయారు చేశాడు. వాళ్ళు పిట్టల దొర కు వున్న అనుకూలతలను, ప్రతికూలతలను పసికట్టడం వాటి మీద ఒక అంచనాకు రావడం మొదలు పెట్టారు. పార్టీ ఆఫీసులో ఎవ్వరూ వుండరు, అంతా ఫీల్డు మీదే వుంటారు. పిట్టల దొర తన మార్కు కుల రాజకీయం మొదలు పెట్టాడు. అర్ధరాత్రి వేళల్లో కుల సంఘాల నాయకుల ఇళ్లల్లో పంచదార పూత మొదలు పెట్టాడు. పిట్టల దొర తన సెక్యూరిటీని ప్రక్కకు పెట్టి రాత్రిళ్ళు గ్రామ పెద్దలను ఒంటరిగా వెళ్లి కలవడం మొదలు పెట్టాడు.

ప్రభుత్వం పేరుతో కొన్ని దొంగ GO ల పత్రాలు సృష్టించాడు. ప్రతి కులానికి ఒక కల్యాణమండపం, ప్రతి కల్యాణ మండపానికి ఒక కోటిరూపాయల నిధులు మంజూరు అయ్యాయని ప్రచారంలో ఊదర కొడుతున్నాడు.

(18)

వీధుల్లో వీరంగం

అధికారం పిట్టల దొర చేతుల్లో ఉంది. నడి రోడ్డు మీద రాణీ ప్రచార రథానికి వెళ్లి బలప్రదర్శనకు దిగాడు పిట్టల దొర. విధ్వంసం సృష్టించి రాణీకి చెడ్డ పేరు తేవాలని ప్రయత్నించాడు. కానీ పోలీసులు మరియు ఎన్నికల కమీషన్ అధికారులు పక్క బజారులో నుంచి వెళ్ళమని ఆదేశించడంతో పిట్టల దొర చేసేది ఏమీ లేక తోక ముడుచుకొని వెళ్లాడు. ఈ విషయాలను గమనిస్తున్న ప్రజలకు పిట్టల దొర మీద విశ్వసనీయత సన్నగిల్లడం మొదలయ్యింది.

(19)

కరెంటు నిలిపివేత

రాణీ ఏ గ్రామంలో ప్రచారం మొదలు పెడితే, ఆ గ్రామంలో పిట్టల దొర తన అధికారాన్ని ఉపయోగించుకొని కరెంటు తీయించే వాడు. కరెంటు తీయడం ఒక రకంగా రాణీ కి కలసి వచ్చింది. ప్రజలు రోజా చర్చించుకోవడం మొదలు పెట్టారు. కరెంటు పోవడం వలన రోజా రాత్రి చూసే సీరియల్ రాకపోవడంతో మహిళలు పిట్టల దొర ను తిట్టడం మొదలు పెట్టారు, అంతే కాకుండా మహిళలు ఇంటి బయటకు వచ్చి రాణీకి హారతులతో స్వాగతం పలికారు.

(20)

నేనే అమెరికా పంపించాను

ఎన్నికల రణ రంగంలో మరింత రక్తి కట్టేలా పిట్టల దొర ప్రదర్శిస్తూ ప్రజలకు బోలెడంత వినోదాన్ని పంచుతున్నాడు. రాణీ భర్తను కుటుంబ సభ్యులను అమెరికా 30 సంవత్సరాల క్రితం నేనే పంపించానని, వాళ్ళ కుటుంబానికి నేను పెట్టిన బిక్ష అని పిట్టల దొర అబద్ధపు ప్రచారం తనే చెప్పడం మొదలు పెట్టాడు. 30 సంవత్సరాల క్రితం పిట్టల లారీ బ్రోకర్ ఆఫీసులో బాయ్ గా చేస్తుండేవాడు, వీడు అమెరికాను మ్యాప్ కూడా చూసి ఉండడు. అని ప్రజలు జోకులు

పేలుస్తున్నారు.పిట్టల దొరకు మతి భ్రమించి మాట్లాడుతున్నాడని చర్చించుకుంటున్నారు. స్వామి తన అనుచరులను పిట్టల దొర కు నాలుగు వైపులా కుమ్మరిస్తున్నాడు.

(21)
రాణి మనోభావాల మీద దెబ్బ కొట్టిన పిట్టల దొర

ఓడిపోతామనే భయం పట్టుకోవడంతో పిట్టల దొర టీం లీడర్ కోటయ్య బృందం ద్వారా రాణి ఫోటోలను మార్ఫింగ్ చేసి అర్ధ నగ్న పోస్టర్లను తయారు చేయించి సోషల్ మీడియాలో ప్రచారం మొదలుపెట్టాడు. రాణి ఫోటోలను అసభ్యంగా బట్టలు లేకుండా సమాజం చీదరించు కొనే విధంగా పిట్టల దొర దిగజారుడి తనం కనిపించింది. ఇది చూసిన రాణి కుటుంబం కంగు తిన్నది. రాజకీయాలు ఇంత దరిద్రంగా ఉంటాయా? ఇంత నీచంగా ఉంటాయని ఊహించలేదు. రాణి ఒక రోజ ఎన్నికల ప్రచారం ఆపేసి ఏడుస్తూ కూర్చుంది. బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళ ఎన్నికలలో పోటీ చేయకూడదా?

రాణి బడుగు బలహీన సామజిక వర్గానికి చెందిన వ్యక్తి, బడుగుజీవులు మౌనంగా ఎదుర్కొంటున్న ఆర్థిక సాంఘీక సాంస్కృతిక రాజకీయ వివక్షలు, దారుణ పైశాచిక అస్పృశ్యత పర్వం తెలిసిన మహిళ.

ఒకానొక సమయంలో సోషల్ మీడియాలో పోస్టులను చూసి మానసిక వత్తిడికి లోనయింది రాణి, ఒకానొక సమయంలో ఆత్మ హత్య చేసుకోవాలనే నిర్ణయం తీసుకుంది. చిన్నగా కుదుట పడి తనను తానే సముదాయించు కుంది. కార్యాకర్తలు మనో ధైర్యం ఇవ్వడంతో ఎన్నికల ప్రచారం ఉదృతం చేసింది. పిట్టల దొరను ఎలాగయినా ఓడించాలనే పంతం పెరిగింది.

(22)
సెటిల్మెంట్ టీం

ఈ టీం పిట్టల దొర పార్టీలోని ప్రధాన నాయకులే టార్గెట్. వాళ్ళకున్న డిమాండులను నెరవేర్చడం. కావలసిన హామీలు ఇవ్వడం, భరోసా కల్పించడం వీరి బాధ్యత. వీళ్ళ పని రోజుకు ఒక పెద్ద పేరున్న నాయకులను, చిన్నా చితక నాయకులను పార్టీలో చేర్చుకోవడం. రోజూ వారికి పార్టీ కండువాలు కప్పడం మరియు వారికి పార్టీలో ఎదో ఒక బాధ్యత అప్పచెప్పడం.

వీళ్ళు అంతా నిశ్శబ్దంగా ఎన్నికల రోజ రిగ్గింగ్, దొంగ ఓట్లు పడకుండా, ఎవరూ అడ్డు రాకుండా చాప కింద నీరులాగా విస్తరిస్తూ వుంటారు. పిట్టల దొర వ్యతిరేకులందరిని ఏకతాటి పైకి తీసుకొచ్చి పిట్టల దొర కు ఉక్కపోత మొదలయ్యేలా చేయడంలో సఫలమయ్యారు. జారిపోతున్న సొంత క్యాడర్ ను కాపాడుకోలేక పిట్టల దొర గుడ్లు తేలేశాడు.

విలేఖరిని హత్య చేసిన కేసులో ముద్దాయిలు గుండమ్మ అనుచరులు చిన్నగా రాణి పార్టీలో చేరారు. వారికి కూడా భారీ స్థాయిలో అనుచరగణం ఉండటంతో పిట్టల దొర ఆధిపత్యాన్ని

ఎదుర్కోవడానికి వారి సహకారం అవసరమని రాణి వారిని తాత్కాలికంగా తన పార్టీలో చేర్చుకుంది. వారు రాణి పార్టీలో ఉంటే గుండమ్మ బలం కొంత మేరకు నియంత్రించ వచ్చు అనేఆశ.

(23)
సోషల్ మీడియా టీమ్

వీళ్ళు పిట్టల దొర చెప్పే ప్రసంగాలు వినడం వాటికి దీటయిన కౌంటర్ సోషల్ మీడియాలో ఇవ్వడం. విమర్శకు ప్రతి విమర్శ, దాడికి-ఎదురు దాడి చేస్తుంటారు.

(24)
పబ్లిసిటీ టీం

వీళ్లు వివిధ రకాల కరపత్రాలను తయారుచేయడం. ఎన్నికల వీడియోలు, స్పీచ్ లు తయారు చేయడం, వాటి ద్వారా రాణి పార్టీ మ్యానిఫ్యాస్టోను పల్నాడు ప్రజలకు చేరువ చేసి వారిని చైతన్యవంతులను చేయడం, ఎన్నికల మేనిఫెస్టో లోని అంశాలను ఓటర్లకు వివరించడం.

(25)
రూట్ మ్యాప్ టీమ్

వీళ్ళు రోజ వారి రూట్ మ్యాప్ తయారుచేయడం. రాణీ ఒక గ్రామంలోకి వచ్చిన వెంటనే అక్కడ ఏమి చేయాలి, అక్కడ స్థానికంగా వున్న సమస్యల మీద అవగాహన కల్పించే వారు.

(26)
రాణీ ప్రచారం

రాణీ తన ఉద్వేగ భరితమైన ప్రసంగాలు ప్రజలను ఆకట్టు కొనేలా, వాళ్ళ మనస్సును తాకేట్టుగా వున్నాయి. కదనరంగంలో పిట్టల దొర ను ఢీ కొట్టే సత్తా రాణీకే ఉందని ప్రజలలో నమ్మకం వచ్చింది. పిట్టల దొర తన రాజకీయ ప్రత్యర్థులను అంటరాని వారిగా చూడటంతో ప్రజలలో పిట్టల దొర మీద వున్న వ్యతిరేకత రాణీకి కలసి వచ్చింది.

రాణి మాట్లాడితే మర ఫిరంగుల మోతలా ఉండేదట. చైతన్యాన్ని రంగరించి చెప్పే డైలాగులు వింటే గడ్డిపోచలు కూడా యుద్ధానికి సిద్ధమయ్యేవనే ప్రతీతిని పొందారు.

రాణి మాటలలో సమాజాన్ని పడగవ విప్పి కాటేయాలని చూస్తున్న విషనాగయిన పిట్టల దొర నిజస్వరూపాన్ని ఎత్తి చూపడంతో పాటు దానికి విరుగుడు ఏదో తెలియజెస్తున్నారు.

(27)
తప్పుడు పోలీసు కేసులు

రాణి దూకుడుకు కళ్లెం వేయడానికి పిట్టల దొర నియోజక వర్గంలో ఎక్కోడో ఆటో తలిగి చనిపోయిన వ్యక్తి కేసును రాణి మీద రుద్దడానికి తప్పుడు పిర్యాదు ఇప్పించాడు. ఆ పిర్యాదును స్వీకరించిన ఎన్నికల కమిషన్, ఆ పిర్యాదు తప్పుడు పిర్యాదు అని తేల్చి కేసు నమోదు చేయలేదు.

కేసు నమోదు చేయమని గుండమ్మ పోలీసు అధికారికి ఫోన్ చేసి బెదిరించింది. అయినా వారు వినలేదు. ఆ సమయంలో నియోజక వర్గంలో ఎక్కడ ప్రమాదం జరిగినా తన అనుచరుల చేత పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయించేది. ఆ ప్రమాదానికి కారణం రాణి ని ఫిర్యాదులో పేర్కొనేది.

పిట్టల దొర అనుచరుడు చేత రెండు తప్పుడు SC, ST అట్రాసిటీ పిర్యాదు రాణి తో పాటు రాణి కుటుంబ సభ్యుల మీద పోలీసు స్టేషన్ లో ఇప్పించాడు. దాన్ని కూడా ఎన్నికల కమిషన్ విచారించి తప్పుడు పిర్యాదు అని కేసు నమోదు చేయలేదు.

ఎన్నికల రోజ శాంతి భద్రతల కోసం వచ్చిన కేంద్ర ప్రభుత్వ భద్రతా దళాల సిబ్బందిని మానేజ్ చేసేవారిని ఎన్నికల రోజ మధ్యాహ్నం నుంచి స్థానిక పల్నాడు వ్యవసాయ మార్కెట్ యార్డులో సేద తీర్చుకోమని ఏర్పాట్లు చేశాడు. సుమారు 15 గ్రామాలలో రిగ్గింగ్ చేసుకున్నాడు. ప్రజలను భయ భ్రాంతులు చేశాడు పిట్టల దొర.

ఎన్నికల సమయంలో ఫ్లెక్సీ లు కట్టారని రాణి మామ అయిన నారాయణ మీద మరియు బంధువుల మీద తీవ్రమైన సెక్షన్ల తో క్రిమినల్ కేసులు పెట్టించాడు పిట్టల దొర.

(28)
పిట్టల దొర పరాజయం

చివరి ప్రయత్నంగా పిట్టల దొర ఎన్నికల రోజ తన సామాజిక వర్గానికి చెందిన రాణి పార్టీ తరుపున వున్న నాయకులకు ఫోనే చేసి ఎన్నికల భూత్ ల నుంచి వైదిలిగితే భారీ స్థాయిలో డబ్బులు ఇస్తానని బ్రతిమ లాడాడు. దానికి కొంతమంది సమ్మతించలేదు. ఎన్నికల మ్యానేజ్మెంట్ లో పిట్టల దొర సిద్ధహస్తుడు.

రాణి గెలుపు ఇక లాంఛనమే అని గుర్తించి, ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెలువడక ముందే అకస్మాత్తుగా పిట్టల దొర మరియు గుండమ్మ హైద్రాబాద్ పారిపోయారు. గుండమ్మను పిట్టల దొర చితక బాది, ఇదంతా నీ వల్లే జరిగిందని గుండమ్మను తన కారులో తోసి హైద్రాబాద్ తీసుకెళ్ళాడంట. పిట్టల దొర ఎన్నికలలో గెలిస్తే అహంకారం పెరుగుతుంది, తను ఓడిపోతే ఉక్రోషంతో రగిలిపోతారు.

పల్నాడు ప్రజలు పిట్టల దొర పీడ విరగడయ్యింది అని ఆనంద పడ్డారు.

(29)
రాణి గెలుపు

నరకాసురుడు సమాజాన్ని అతలాకుతలం చేస్తుంటే సాక్షాత్తు శ్రీకృష్ణుడు సత్యభామతో వచ్చి ఆ రాక్షసుణ్ణి వధించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాడు. అదే తరహాలో స్వామి రాణి తో వచ్చి పిట్టల దొరను ఓడించాడు. దీపావళి కన్నా ఎక్కువగా పల్నాడు ప్రజలు స్వచ్ఛందంగా ఇంటి బయటకు వచ్చి బాణాసంచా కాల్చారు.

ఎంతో మంది పెద్దలను దూరంగా పెట్టి కత్తి దూసిన రాణీ కుటుంబం తెగువ, రాజకీయ చతురత రాజ్యాధికారాన్ని సాదించి పెట్టింది. వారు చూపించిన సాహసం దశాబ్దాల సంప్రదాయాన్ని బద్దలు కొట్టి, చరిత్రను తిరగరాసింది అంతే కాకుండా ఉక్కు మహిళగా పేరు తెచ్చుకుంది. పిట్టల దొర ఎదురు దాడిని రాణీ వర్గం ఏకోన్ముఖంగా పోరాడి అడ్డుకున్నారు.

రాణీ మాటకారే కాదు, అపరిపిమితమైన సాహసి. చావో రేవో తేల్చుకోవాల్సిన తరుణంలో ఏ మాత్రం తటపటాయించకుండా కత్తిదూయగల ఆ ధర్యమే విజేతను చేసింది. గుండె నిబ్బరానికీ, దేర్యానికి మారుపేరైన రాణీ భర్త స్వామి కు మరింత బలాన్ని చేకూర్చింది. స్వామి కు అపరిమితమైన ఆత్మవిశ్వాసం, ప్రతి ఎదురు దెబ్బనీ మనోనిబ్బరంతో ఎదుర్కొనే స్వభావం కారణం.

విజేతలను అందరూ ఆరాధనా భావంతో చూస్తారు. కానీ ఆ విజేతల ఆంతరంగిక పరిస్థితి వేరు. ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి వారు నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలి. ఎక్కడ వెనక్కి తగ్గినా వైఫల్యం తలుపు తట్టడానికి సిద్ధంగా ఉంటుంది. అది చదువా, ఉద్యోగమా, వ్యాపారమా, వ్యవసాయమా, క్రీడలా, రాజకీయాలా అన్న అంశాలతో నిమిత్తం లేదు. ఏ రంగం వారికైనా ఇది తప్పదు. జయా పజయాలను సమంగా స్వీకరించే స్థితప్రజ్ఞత, నిత్యం సవాళ్లను ఎదుర్కొనే సాహసం సహజంగా అలవడేవి కాదు.

చుట్టూ ఉన్న పరిస్థితులతో, వ్యక్తులతో పోరాడుతూనే...తనపై తాను పోరాటం చేసుకుంటే తప్ప ఇవి సాధ్యపడవు. అడుగడుగునా ఆధిపత్య ధోరణులు, పితృస్వామిక భావజాలం తొంగి చూసే సమాజంలో ఎలాంటి నేపధ్యమూ లేని కుటుంబాల నుంచి వచ్చిన మహిళలకు ఎదో ఒక రూపంలో, ఎప్పుడో ఒకప్పుడు సమస్యలు తప్పవు. వాటన్నింటినీ దీటుగా ఎదుర్కోవడం, తనను తాను నిరూపించుకోవడం, ప్రజల అభిమానం పొందగలగడం ఒక మహిళ అయిన రాణికి కష్టతరం కావచ్చేమో?

(30)

రాణి పరిపాలన

రాణి రాజకీయాలలో గానీ పరిపాలనలో గాని ఎలాంటి సొంత నిర్ణయాలు అయినా తీసుకోవడానికి స్వామి పూర్తి స్వేచ్చ ఇచ్చాడు. ఎన్నికల తరువాత స్వామి తన వ్యాపారంలో ఆయన నిమగ్నమై పోయాడు. రాణి మామయ్య తన దేవస్థానం నిర్మాణానికే పరిమితమయ్యాడు.

చిన్న చిన్న పనులే ఒక్కో సారి గొప్ప ఆనందాలని ఇస్తాయి. ట్రాఫిక్ సమస్యతో, మృత్యులోకానికి రాజమార్గాలుగా ఎల్లప్పుడూ ప్రమాదాలతో వందల మంది చనిపోయిన పల్నాడు పట్టణానికి రెండు వైపులా జాతీయ రహదారి నిర్మించింది. ప్రతి గ్రామానికి ఒక వైద్యశాలను నిర్మించింది. పల్నాడు పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో 300 పడకల ఆసుపత్రిని నిర్మించింది. పాత పాఠశాలలను రిపేర్ చేయించి వారికి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసింది. స్కూళ్ళు లేని గ్రామాలలో కొత్తగా స్కూళ్లను నిర్మించింది. స్మశాన వాటికలు లేని చోట స్మశాన వాటికలు నిర్మించింది. ప్రతి గ్రామానికి త్రాగు నీరు అందించింది. తన పాలనలో రైతులకు ఎలాంటి కష్టాలు లేకుండా, రైతుల దగ్గర దోచుకుంటున్న అధికారిని నిలదీసి సస్పెండ్ చేయించింది.

ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతిని అరికట్టింది, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని ఆకస్మిక తనికీలు చేసి నియంత్రించింది. తన హయాంలో పేకాట అనేది కనిపించకుండా చేసింది.

తన హయాంలో వ్యాపారస్తులు సంతోషంగా తమ వ్యాపారాలు చేసుకున్నారు. ఎవరి బ్రతుకు వారు బ్రతకడానికి పూర్తి స్వేచ్ఛగా ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేసింది.

పల్నాడు నియోజకవర్గంలో 125 ఎకరాల నివాస భూమిని సేకరించి వేల మందికి నివాస గృహానికి స్థలం కేటాయించింది. రాణి తన హయాంలో ఊర్లు కట్టించింది.

కరోనా కష్ట కాలంలో తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా కొన్ని వందల మందిని బ్రతికించింది. కరోనా లాక్ డౌన్ సమయంలో ప్రజలకు కావాల్సిన నిత్యావసర సరుకులను ఉచితంగా తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించింది. నియోజక వర్గంలో ఆకలి అనేది లేకుండా ప్రజలను కంటికి రెప్ప లాగా కాపాడుకుంది.

కాల్ మనీ వ్యాపారస్తులు పురపాలక సంఘంలో పని చేస్తున్న శానిటేషన్ కార్మికుల దగ్గర అధిక వడ్డీ వసూళ్లు చెసి వేధిస్తున్న వారి నుంచి విముక్తి కల్పించింది.

పిట్టల దొర లాగా చిల్లర ఆరోపణలు వ్యక్తిగత ఆరోపణలు ఎప్పుడూ చేసేది కాదు. ప్రజల దైనందిన సమస్యలపై ఆమె ఎప్పుడూ శాసన సభలో తన గళం విప్పారు. నిరుపేదలకు భూమి పంపిణీ, విద్య, ఉద్యోగాలు, నివాస గృహాలు ఏర్పటు చేసింది.

రాణి ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో ధారాళంగా మాట్లాడుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున మన దేశ రాజధాని అయిన ఢిల్లీలో ఎంతటి ప్రభుత్వ కార్యక్రమం అయినా ముఖ్యమంత్రి గారు రాణిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా పంపేవారు.

ఆమెది నిఖార్సయిన నిస్వార్థ ప్రజాసేవ. నిరుపేదలకు, కుల వృత్తులు, చేతి వృత్తుల కుటుంబాల వారికి ప్రభుత్వం నుంచి సబ్సిడీతో రుణాలు ఇప్పిచాడు, CM రిలీఫ్ ఫండ్ నుంచి అత్యధికంగా పల్నాడు నియోజకవర్గ ప్రజలకు అందించారు.

పల్నాడు నియోజకవర్గంలోని అందరిని కలుపుకొని పోతూ ఒక వైపు అభివృద్ధి చేస్తూ ఒంటరిగా పోరాడుతూ, ప్రతి సమస్యను ఛేదించడంలో అనుభవం రావడంతో తన పార్టీ అధ్యక్షుడు రాణిని 'ఉక్కు మహిళ' అని సంబోదించే వాడు.

నియోజకవర్గంలోని ఎక్కువ గ్రామాల్లో ఇల్లు లేని వారికి ప్రభుత్వ సహకారంతో ఇంటి స్థలాన్ని సుమారుగా 10 వేల మంది పేదవాళ్లకు రాణి ఇప్పించింది. పిట్టల దొర మరియు గుండమ్మ గురించి పట్టించుకోవడం మానేసింది. మనకెందుకులే అని వాళ్ళను పట్టించుకోవడం మానేసింది.

(31)
కడుపు మంటతో దాడులు

రాణి పల్నాడు నియోజకవర్గంలో పిట్టల దొర మీద గెలిచిన దగ్గరి నుంచి చాప కింద నీరులా పిట్టల దొర అనుచరులు అదును చూసి దెబ్బ మీద దెబ్బలు కొడుతూనే ఉన్నారు. పిట్టల దొర తన అనుచరుల ద్వారా రాణి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ సరయిన సమయం కోసం వేచి చూస్తున్నారు.

ఒక రోజు స్థానికంగా జరిగే మహాశివరాత్రి తిరుణాల సమయంలో, రాత్రి సమయంలో రాణిని కారు మీద సుమారు 50 మంది పిట్టల దొర అనుచరులు రాళ్లతో, రాడ్లతో కారు మీద దాడి చేశారు. ఆ సమయంలో కారులో రాణి లేకపోవడం, తన కుటుంబ సభ్యులు ఉండడంతో, కుటుంబ సభ్యుల మీద దాడి చేసి కారును ధ్వంసం చేశారు. రాణి కారు డ్రైవర్ చాక చక్యంగా వ్యవహరించడంతో కారులో ఉన్న కుటుంబ సభ్యులు చిన్న చిన్న గాయాలతో ప్రణాలతో బ్రతికి బయట పడ్డారు.



పిట్టల దొర ప్రభుత్వ వివిధ శాఖలలో వున్న తన అనుచరుల చేత సుమారు రెండు సంవత్సరాలు రాణి మరియు తన PA ల ఫోన్ లను అనధికారంగా ట్యాపింగ్ చేయించాడు, సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద స్థాయిలో ఉన్న పోలీసు అధికారులను సస్పెండ్ చేసాడు. పిట్టల దొర మనుషుల చేత సామాజిక మాధ్యమాలలో నిందలు వేసి రాణిని ప్రతి క్షణం వెంటాడుతూనే వున్నాడు.

రాణి ఎన్నికలలో పిట్టల దొర మీద గెలిచిన ఆనందం లేదు, ప్రతి రోజూ సమస్యే, రాణి సొంత పార్టీలోని నాయకులను ప్రోత్సహించి వారి చేత నిందలు వేయిచడం, విమర్శలు చేయించడం ప్రతి నిత్యం జరిగే కార్యక్రమంగా ఉంది. రోజూ ఒక వింత వార్తా సృష్టిస్తూనే ఉన్నాడు పిట్టల దొర.

(32)

కథానాయక (మీనా)

స్వామి కూతురు మీనా ఈ కథలో కథానాయక. మీనా అమెరికా లో పుట్టి పెరిగింది. మీనా పల్నాడు పట్టణంలో ఉన్న పల్నాడు ఇంజినీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజినీరింగ్ కోర్సు లో జాయిన్ అయ్యింది. మీనా కు సివిల్ ఇంజినీరింగ్ అంటే చాలా ఇష్టం. పెద్ద పెద్ద కట్టడాలు అంటే మహా ఇష్టం.

(33)

కథానాయకుడు

గుడి స్థపతి (పేరు చంటి) ఈ సినిమాలో హీరో. అతను వాస్తుతో పాటు ఫైన్ ఆర్ట్స్ చదివాడు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ వేద పాఠశాలలో వేదశాస్త్రంలో పట్టా కూడా పొందాడు.

తెలుగులో, "స్థపతి" అనే పదానికి ముఖ్యంగా శిల్పి లేదా వాస్తుశిల్పి అని అర్థం. అంటే, భవనాలు, దేవాలయాలు, విగ్రహాలు మొదలైన వాటిని నిర్మించే లేదా చెక్కే కళాకారుడు లేదా నిపుణుడు అని అర్థం. ఇంకా, "స్థపతి" అంటే గొప్ప వ్యక్తి లేదా నైపుణ్యం కలిగిన వ్యక్తి అని కూడా అర్థం చేసుకోవచ్చు.

(34)

మీనా చంటి ల ప్రేమ కథ

చంటి వేసే మంచి డిజైన్ మీనాకు బాగా నచ్చేది. వారిద్దరూ తాతయ్యతో కలసి దక్షిణ భారతదేశ యాత్రకు వెళ్లారు. అక్కడ పురాతన దేవస్థానాలను చూసి మంచి డిజైన్ ను సెలెక్ట్ చేయాలని వెళ్లారు. ఈ ప్రయాణ సమయంలో మీనాకు చంటి కి ఒకరి మీద ఒకరికి ఇష్టం పెరుగుతుంది.

దేవస్థానం గోపురాల మీద చెక్కిన కొన్ని సరసాల శిల్పాలను చూసి... ఒకరి మొహం ఒకరు చూసుకొని నవ్వు కొనేవారు. ఒక సందర్భంలో మీనా, ఇలాంటివి మనం మన డిజైన్ లో కూడా ఉన్నాయా? అని అడిగే సరికి చంటికి ఆశ్చర్యం వేసి సిగ్గుతో తల ప్రక్కకు తిప్పాడు. ప్రయాణ సమయంలో చంటిని ఆ డిజైన్ స్కెచ్ వేశారా అని టీజ్ చేస్తుండేది.

దేవస్థానం పునః నిర్మాణం కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్న పనీ కావడంతో, ప్రభుత్వ సహకారంతో పాటు, ప్రజలు ఇచ్చిన చందాలు మరియు భారీ స్థాయిలో తన సొంత నిధులతో పెద్దాయన ఎలా గోలా కష్టపడి గుడిని పునః నిర్మించాడు...

(35)

దేవస్థానం పునఃప్రతిష్ట

MLA గా గెలిచిన తరువాత మామయ్య కోరిక ప్రకారం ప్రభుత్వం నుంచి దేవస్థానం పునఃప్రతిష్ట కోసం నిధులను మంజారు చేయించింది రాణి. దేవస్థానం నిర్మాణానికి కావాల్సిన డిజైన్ పనులు, నిర్మాణానికి సంబందించిన పనులకు రాణి కూతురు మీనా తాతయ్యకు చేదోడు వాదోడుగా రోజూ పర్యవేక్షణ చేసేది. మీనా అండగా ఉండటంతో తాతయ్య కూడా పనులు చక చకా చేయించేవాడు.

దేముడి ప్రాణ ప్రతిష్ట కోలాహలంగా పండుగ వాతావరంలో రాణి MLA హోదాతో భారీ స్థాయిలో నారాయణ జరిపించాడు.

తిరుమల నుంచి వేద పండితులను పిలిపించి దేవాలయంలో స్వామి వారిని ప్రతిష్టించారు. భారీ స్థాయిలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు. ప్రతిష్ట జగతున్న సమయంలో, ఆ ఒక్క ప్రదేశంలోనే భారీ స్థాయిలో వర్షం పడింది. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలు జరుతున్న వింతను ప్రత్యక్షముగా చూసి ఆశ్చర్యానికి గురయ్యారు.

ఇంకా కొన్ని చిన్న చిన్న మిగిలిన పనులు పూర్తి చేసే పనిలో నిమగ్నమయ్యాడు పెద్దాయన.

(36)

మరో ఎన్నికల రణరంగం (అంతా మాయ)

రాణి ఐదు సంవత్సరాల పల్నాడు నియోజకవర్గ శాసన సభ్యురాలుగా పదవి ముగియనుంది. మరో సారి ఎన్నికలు రాబోతున్నాయి.

1. రాణిని ఎన్నికలలో మరో సారి పోటీ చేయమని పార్టీ నాయకత్వం కోరడం జరిగింది. దానికి ఇష్టం లేకపోయినా తప్పని పరిస్థితులలో స్వామి అంగీకరించడంతో రాణి ఎన్నికలలో పిట్టల దొర మీద పోటీగా నిలపడింది.

2. కొంత మంది నాయకులు రాణిని కరివేపాకు వాడుకున్నట్టు వాడుకొని ఎన్నికలకు ముందు పిట్టల దొర పంచన చేరారు.

3. మీనా కూడా ఈ సారి ఎన్నికల ప్రచారంలో పాల్గొని తల్లి గెలుపుకు కృషి చేసింది. ఎన్నికలలో ఒక వ్యూహ కర్తగా పనిచేసింది. సోషల్ మీడియాను వేదిక చేసుకొని తన తల్లి రాణి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం మొదలు పెట్టింది.

4. రాణి పాలనలో రాణి కి తెలియకుండా పిట్టల దొర కాలంలో విలేఖరిని హత్య చేసిన ముద్దాయిలు బెదిరింపు వసూళ్లు చేస్తుండటంతో రాణి వాళ్ళను పక్కన పెట్టింది. వాళ్ళు రాణి మీద కోపం మరియు కక్ష పెంచుకున్నారు. రాణి మరో సారి గెలిస్తే మనల్ని వదిలిపెట్టదు విలేఖరి హత్య కేసును తిరుగతోడుతుంది అని నిర్ణయించుకొని పిట్టల దొర పంచన మరలా చేరారు.

5. ఎన్నికల ప్రచారంలో పిట్టల దొర కనిపించిన ప్రతి పసి బిడ్డ ముక్కు చీమిడి తీస్తున్నాడు. మీ బిడ్డల ఆలనా, పాలనా చూసేది మేమే అని పిట్టల దొర మరియు గుండమ్మ పల్నాడు ప్రజల చెవుల్లో మోత మోగించారు. పల్నాడు ప్రజల కోసమే బతికిన వారమని ఊదర కొడుతున్నాడు పిట్టల దొర కుటుంబం. రోడ్డు ప్రక్కన ఇడ్లీ బండి కనిపిస్తే చాలు దోశలు వేయడం మొదలెట్టింది గుండమ్మ.

6. గుండమ్మ కొంగు చాచి అడుగుతున్నాను అని, ఏడుపు మొఖంతో ఇంటింటికి తిరుగుతూ శోకాలు మొదలు పెట్టింది. ఈ ఓట్ల పండుగకు పిట్టల దొర ' నివ్వు తిన్నంత బిర్యాని' అని పట్టణం లోని ప్రతి సెంటర్లలో క్యాంటీన్లను ఏర్పాటు చేశాడు. తాగే వాడికి తాగినంత మందు సరఫరా చేశాడు. నిబద్ధత, నిజాయితీ లేని ఒక అవకాశ వాది పిట్టల దొర.

7. పిట్టల దొర కుటుంబం మ్యాజిక్కులు, జిమ్మిక్కులతో పల్నాడు రోడ్ల మీద నానా యాతన పడుతున్నారు. మేము మారాము మమ్మల్ని నమ్మండి అని స్లోగన్ల తో ప్రతి బజారులో పోస్టర్లు అతికించారు.

8. పిట్టల దొర కొడుకు సూట్ కంపెనీలు పెట్టి, వాటి ద్వారా సుమారు 50 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో నిందితుడు. అతను కేంద్ర ప్రభుత్వం ఎన్నిసార్లు విచారణకు పిలిచినా

రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ సంస్థ అతనిని అరెస్టు చేసి రాజమండ్రి కేంద్ర కర్మాగారానికి తరలించింది. ఈ విషయంలో రాణికి ఎలాంటి సంబంధం లేకపోయినా పిట్టల దొర రాణి మీద నింద మోపి, రాణి నా కొడుకును జైలు పాలు చేసింది నన్ను ఎన్నికలలో ఎదుర్కోలేక అని తప్పుడు ప్రచారం మొదలెట్టాడు. పిట్టల దొర కొడుకు కటకటాలు వెనుక ఉన్న ఫోటోలను తయారు చేయించి విస్తృతంగా ప్రచారం చేయించాడు. గుండమ్మ చెంగు చాచి పొర్లు దండాలు పెడుతూ గడప గడపకు వెళ్లి ఎక్కిళ్ళు పెట్టి ఏడ్చింది.

9. ఈ ఎన్నికలలో రాణిని ఓడించడమే పెద్ద పనిగా పెట్టుకొని ప్రజలను బెదిరించి, ఎన్నికలలో భారీగా దొంగ ఓట్లు వేయించాడు పిట్టల దొర. ఎన్నికలలో భారీ స్థాయిలో రిగ్గింగ్ చేసుకున్నాడు. వివిధ గ్రామాల నుంచి తన అనుచరులను తీసుకొచ్చి తన వార్డులోనే వంద శాతం దొంగ ఓట్లు వేసుకొన్నాడు. ఎన్నికల కౌంటింగ్ ఏజంట్లను బెదిరించాడు, కౌంటింగ్ కు వెళ్ళడానికే రాణి తరుపు ఏజెంట్లకు భయం పట్టుకుంది.

(37)

రెండవ ఎన్నికల ఫలితాలు తారుమారు

1. రాణి ఎన్నికలలో పరాజయం అయ్యింది. ఎన్నికల ఫలితాలు ఆశ్చర్య పరిచాయి.

2. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే, గుండమ్మ ఆదేశాల మేరకు పల్నాడు నియోజక వర్గంలో వున్న అన్ని ప్రభుత్వ చక్ పోస్టులను గుండమ్మ అనుచరులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వానికి చెందాల్సిన చెక్ పోస్టు ద్వారా వచ్చే ఆదాయం గుండమ్మ వసూళ్లు చేసుకోవడం మొదలు పెట్టింది.

3. ఎన్నికలలో ఓడిపోయిన తరువాత, తన అనుచరుల మీద జరుగుతున్న దాడులకు చలించి రాణి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్ణయం తీసుకొని తన పల్నాడు నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో వచ్చారు. రాణి ని ఎలాగయినా దేశం నుంచి ఎల్లగొట్టడానికి రౌడీలతో కలసి పిట్టల దొర పథకం పన్నాడు. రాణి గారాల పట్టి మీనా మీద కేసు పెట్టి జైలులో వేస్తే, భయంతో దేశం వదిలి పారి పోతారని పథకం రచించారు.

4. రాణి కుటుంబాన్ని అణచి వేసే కక్ష సాధింపు పిట్టల దొర ఆరంభించాడు. పల్నాడు నియోజక వర్గంలో గుండమ్మ మొదలు పెట్టిన కక్ష సాదింపులకు రాజ్యాంగ వ్యవస్థలు ఒక్క సారిగా కుప్ప కూలిపోయాయి. పిట్టలదొర ఉన్మాదంతో రెచ్చి పోతున్నాడు

5. రాణి కుటుంబంకు చెందిన ఆస్తులను రాత్రికి రాత్రి బుల్డోజర్లతో ద్వంసం చేయించాడు. రాణి పార్టీ కార్యాలయాన్ని ద్వంసం చేయించాడు. రాణి పార్టీ కార్యాలయం పై తన పార్టీ ఫ్లెక్సీ వేయించి తన పార్టీ జండాను ఎగుర వేశాడు. పార్టీ కార్యాలయంలో ఫర్నీచర్ మొత్తం ద్వంసం చేయించాడు పిట్టల దొర.

6. పిట్టల దొర కు వ్యతిరేకంగా వార్తలు రాసిన పత్రికా విలేకరులను పల్నాడు పట్టణంలో కిడ్నాప్ చేయించి దారుణంగా భౌతిక దాడి చేసి హింసించాడు. కృష్ణ అనే విలేఖరిని చంపే స్థాయిలో

హింసించి చనిపోయాడనే అనుమానంతో పల్నాడు నియోజకవర్గం పొలిమేరల్లో పంట కాలువలో విసిరేసి వెళ్లారు. చావు బ్రతుకుల మధ్య ఊపిరి పోసుకున్న కృష్ణ ఇచ్చిన ఫిర్యాదును పోలీసు అధికారి కామేష్ నాయుడు కేసు నమోదు కూడా చేయకుండా ఎక్కువగా మాట్లాడితే, తిరిగి కృష్ణ మీద కేసు పెట్టడానికి సిద్ధమయ్యాడు. ఈ రోజుకు కూడా కేసు నమోదు కాలేదు. రోజు వారి కూలి పనిచేసుకునే కృష్ణ అమ్మను పోలీసు అధికారి కామేష్ నాయుడు నెలరోజులు పాటు స్టేషన్ లో ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చోబెట్టాడు.

7. ఆ తరువాత కొన్ని రోజులకు కృష్ణ కనుమరుగు అయిపోయాడు. ఈ రోజుకూ ఈ పత్రికా విలేకరి ఆచూకీ లేదు. రాబోయే కాలంలో నిజం నిలకడగా బయటకు వస్తుంది.

8. గుండమ్మ శునకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగి అయిన చంటి కి కబురు పంపి పిలిపించింది. కబురు విన్న చంటి వణికి పోయాడు. చంటి ప్రభుత్వ ఉద్యోగం నుంచి సస్పెండ్ కాకుండా ఉండాలంటే, మీనా మరియు పెద్దాయన మీద కేసు పెట్టాలని బెదిరించింది.

9. చంటీ ది పేద కుటుంబం, తీవ్ర ఆరోగ్య సమస్యలతో కాలం నెట్టుకొస్తున్న తల్లి తండ్రులు మరియు పెళ్ళి కాని చెల్లి అందరూ చంటి సంపాదన మీద ఆధారపడి జీవిచండంతో, ఉద్యోగం పొతే కుటుంబం ఇబ్బందులు పడుతుంది అని శునకం బెదిరింపుతో, శునకం రాసిన పోలీసు పిర్యాదు మీద సంతకం పెట్టాడు. చంటి కి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించిదే రాణి.

10. అసలు ఆ ఫిర్యాదులో ఏముందో, ఎవరి పేర్లు రాసారో కూడా చంటి చూసుకోలేదు. చంటి సంతకం పెట్టిన ఫిర్యాదును పోలీసు అధికారి కామేష్ నాయుడుకు పంపి FIR చేయించింది పిట్టల గుండమ్మ.

11. ఈ ఫిర్యాదులో మీనా మరియు పెద్దాయన ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండా దేవస్థానం నిర్మించారని, ప్రభుత్వ అనుమతి లేకుండా దేవస్థానం డిజైన్ మార్చి నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

12. గుండమ్మ వత్తిడితో అర్ధరాత్రి పెద్దాయనను మరియు మీనాను పోలీసులు స్టేషన్ కు తీసుకెళ్లి అరెస్టు చూపించారు. పెద్దాయన ఆరోగ్యం బాగాలేక పోవడంతో ఆయనను స్టేషన్ లో ఒక గదిలో కూర్చో బెట్టారు పోలీసులు.

13. మీనాను ఒక రోజ రాత్రి స్టేషన్ ప్రక్కన వున్న పాత పోలీసు క్వార్టర్స్ లో ఉన్న పాడుపడిన రూములో కూర్చోబెట్టారు పోలీసులు. గుండమ్మ తన అనుచరులైన కొంతమంది మహిళలను మీనా ను పోలీసులు దాచి వున్న ప్రదేశానికి పంపి, మీనా తల్లి అయిన రాణి ని పచ్చి బూతులు తిట్టించింది గుండమ్మ. ఆ బూతులు వినడానికి మీనాకు చాలా కష్టంగా ఉంది. నాగరిక సమాజంలో నివసించే వారు మాట్లాడే బాష కాదు.

14. చివరకు మీనాకు పోలీసులు ముసుగు వేసి పత్రికా సమావేశంలో ప్రవేశ పెట్టారు. చేతులు వెనుకకు కట్టి చెవులకు మ్యూజిక్ సిస్టమ్ హెడ్ ఫోన్స్ పెట్టి, అక్కడ ఏమి జరుగుతుందో అర్థం కాకుండా ఉండేందుకు గుండమ్మ పోలీసులకు చెప్పి ఏర్పాటు చేసింది.

15.ఇది చూసిన రాణి కుటుంబ సభ్యులు మరియు పల్నాడు నియోజకవర్గ ప్రజలు కంగుతిన్నారు. ప్రజలు ఒక భయానక వాతావణం లోకి వెళ్లిపోయారు.

(38)

పిట్టల్లా వలస పోయి పిట్టల దొర గూటికి

వీళ్లకు రెండేసి ముఖాలు ఉంటాయి. అధికారంలో ఉన్నప్పుడు ఒక ముఖాన్ని చూపిస్తారు. అధికారం లేనప్పుడు మరో ముఖాన్ని చూపిస్తారు. రాజకీయాలలో కొన్ని దశాబ్దాల కాలంగా పిట్టల దొర పెత్తందారి పరిపాలనలో ఎంతో మంది రాజకీయంగా ఎదుగుదల లేక అణిగి మణిగి వున్నారు.

రాజ్యాధికారానికి దూరంగా వున్న నాయకులను రాణి పల్నాడు నియోజకవర్గంలో వెతికి వారిని ప్రోత్సహించి వారికి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మరియు నియోజకవర్గ స్థాయి నాయకులకు ప్రభుత్వ అధికార పదవులను రాణి కట్టబెట్టింది.

పాత బేరింగులకు గ్రీజ పూసుకొని అమ్ముకొనే, రోజ వారి కూలికి ఇంటికి సున్నం వేసుకొనే, పాత కుర్చీలు అమ్ముకొనే, ఇలాంటి చిన్న చిన్న పనులు చేసుకుంటూ బ్రతికే వారిని చేరతీసి సామాజికంగా అన్ని వెనుకబడిన కులాలకు చెందిన వారికి రాజ్యాధికారానికి దగ్గర చేసింది రాణి.

రాణి కి సీటు ఇవ్వొద్దు అని పార్టీ అధిష్టానం దగ్గరకు వెళ్లి పిర్యాదు చేసిన వాళ్ళు, రాణికి దూరంగా ఉంటున్నా గాని పిలిపించి వారికి కూడా రాజ్యాధికారంలో భాగస్వాములను చేసింది.



రాణి రాజకీయాలలోకి రాక ముందు, రాణి రాజకీయాలలోకి వచ్చిన తరువాత వారి వారి జీవితాలలో వచ్చిన మార్పే ఒక ఉదహరణ. మరొకరి దగ్గర అప్పులు తీసుకొని కట్టలేక దివాళా తీసినోళ్లు, రాణి చేసిన సహాయంతో మరొకరికి వడ్డీలకు తిప్పుకొనే స్థాయికి వచ్చారు. రాణి రాజకీయాలలో రాక ముందు డొక్కు సైకిల్ మీద తిరిగినోళ్ళు, రాణి చేసిన సహాయంతో బుల్లెట్ల మీద తిరగడం మొదలెట్టారు.

జీవితంలో ఒక్క సారి కూడా అద్దెకు కారు తీసుకోనోళ్లు, రాణి చేసిన సహాయానికి ఫార్చునర్ కార్లు కొని వాటిలో దర్జాగా తిరిగే స్థాయికి చేసుకున్నారు. కారు డ్రైవర్ గా వచ్చినోడు, రెండు అంతస్తుల బిల్డింగ్ లు కట్టుకొని సొంత కారులో సంక్రాంతికి కోడి పందేలకు వెళ్ళే స్థితిలోకి వెళ్లారు.

తినడానికి తిండి కూడా లేని కొంతమంది వ్యక్తులు రాణి చేసిన సహాయంతో ఈ రోజా హిమాలయ లేదా ఆక్వా మైన్ మినరల్ వాటర్ తప్పితే గుటక పడని పరిస్థితి.

స్థానిక సంస్థల ఎన్నికలలో పేద వాళ్లకే తన పార్టీ తరుపున సీట్లు ఇచ్చి, పల్నాడు మున్సిపాల్టీ గేడ కూడా గతంలో తాక లేని వ్యక్తుల్ని కౌన్సిలర్లను తన సొంత నిధులు ఎన్నికలలో వెచ్చించి భారీ మెజారిటీతో గెలియించుకుంది.

గతంలో పెత్తందారీ పాలనలో గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో కాలు పెట్టడానికి కూడా సాహసించలేని వాళ్ళను పంచాయితీ సర్పంచులుగా చేసి, వారికి పూర్తి స్థాయి స్వేచ్ఛ ఇచ్చి గ్రామాల అభివృద్ధికి ప్రోత్సహించినది.

కానీ ఎన్నికలు సమీపించే సమయానికి పిట్టల దొర నూకలు చల్లి అందరినీ వలేసి కొనేసాడు, వీళ్ళందరూ పిట్టల దొర చల్లిన కంట్రోల్ బియ్యం నూకలకు అమ్ముడు పోయారు. కొంత మందికి ఇళ్ల స్థలాలు ఆశ చూపాడు. ఒక్కొక్కరిని రూ.25 లక్షలు తక్కువ కాకుండా ఇచ్చి ఒక్కొక్కరిని కొనేశాడు. వీరందరూ పిట్టల దొరుకు ఈడిగం చేయడం మొదలెట్టారు.

మనం మనుషులం. చూసే కళ్ళూ, ప్రశ్నించే నోరూ, ఆలోచించే మెదడూ వున్న మానవులం, అయినా మనలో కొద్దిమంది కుక్కల్ని ప్రేమించినంతగా మనుషుల్ని ప్రేమించరు... మనుషుల్ని చంపి కుక్కల్ని పోషిస్తున్నారు. ఈ కుక్క జాతి పిట్టల దొరను కుర్చీల కెక్కిస్తున్నాం.

(39)
తోడేళ్ళ ఫ్యాక్టరీ

బాహుబలి సినిమాలో మాహిష్మతి సామ్రాజ్యం పైకి దండెత్తిన కీచక మూకలా సోషల్ మీడియాలో రాణి మీద పిట్టల దొర చేయించే యుద్ధాలకు కొదవలేదు. అచ్చేసిన ఆంబోతులను ప్రభుత్వ జీతాలతో పల్నాడు వ్యవసాయ మార్కెట్ యార్డులో తాత్కాలిక ఉద్యోగులుగా నియమించి రాణి మీద సోషల్ మీడియాలో విష ప్రచారానికి ప్రయోగించాడు పిట్టల దొర. వీరి వికృత క్రీడకు హద్దే లేదు.

(40)
క్రూరంగా కామేష్ రాయుడు

ఎన్నికలలో గెలిపొందిన మరుక్షణం పిట్టల దొర వెదికి మరీ కామేషు రాయుడు అనే ఉన్మాది పోలీసు అధికారిని పల్నాడు నియోజకవర్గానికి నియమించుకున్నాడు. స్పష్టంగా చెప్పాలంటే పల్నాడు ప్రజలు ఇంతవరకు ఎన్నడూ చూడని విధ్వంసక శక్తిని చూపించాలని పిట్టల దొర నిర్ణయించుకున్నాడు. పిచ్చి కుక్క కన్నా హీనంగా నిర్ణయాలు తీసుకొని కామేష్ రాయుడు ద్వారా అమలు పరచడం మొదలెట్టాడు పిట్టల దొర.

కామేష్ రాయుడు పిట్టల దొర అడుగులకు మడుగులొత్తుతూ, బరితెగిస్తున్న పిట్టల దొర అనుచర గూండాలకు రక్షణ కల్పించి, బాధితులపైన, బాధితులకు అండగా నిలచిన వారి మీద

తప్పుడు కేసులు బనాయిస్తూ ఉంటాడు. కామేష్ రాయుడు ది ఏకపాత్రాభినయం. రాణి ని మరియు ఆమె కుటుంబాన్ని ఉక్కు పాదంతో అణచి వేస్తాను అని పిట్టల దొరుకు హామీ ఇచ్చాడు కామేష్ రాయుడు.

రాణికి అండగా వున్న కార్యాకర్తలను కామేష్ రాయుడు స్టేషన్ కు పిలిపించి బాగా కొట్టిస్తుంటాడు. కామేష్ రాయుడు ఉన్మాదంతో పడగ విప్పి బుసలు కొడుతున్నాడు.

పిట్టల దొర పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా స్టోరీలు అల్లుతూ పిర్యాదులు తయారు చేయిస్తాడు. ఆ ఫిర్యాదులను కామేష్ రాయుడు FIR చేస్తాడు. కేసు నమోదు అయ్యింది కాబట్టి, కామేష్ రాయుడు రెచ్చి పోతాడు.

పల్నాడు పోలీసు స్టేషన్ ను రాణి అనుచరుల చేత బాత్రూం లను కడిగించాడు. వారాల కొలది అక్రమంగా స్టేషన్ లో నిర్బంధించి చిత్ర హింసలకు గురి చేశాడు పోలీసు అధికారి కామేష్ రాయుడు.



జరుగుతున్న పరిణామాలకు భయపడి కొంత మంది రాణి అనుచరులు పల్నాడు వదిలి బెంగుళూరు లో బిక్కు బిక్కు మంటూ తల దాచుకున్నారు. కామేష్ రాయుడు కసిగా వ్యవహరిస్తూ పిట్టల దొరతో జతకట్టి రాణిని అంతమొందించాలని ప్రయత్నం మొదలెట్టాడు. బెంగుళూరులో వున్న వాళ్ళని కూడా జల్లెడ పట్టి మరి అదుపులోకి తీసుకొని బెంగుళూరు నుంచి పల్నాడు వరకు కొట్టుకొంటూ కారులో తీసుకొచ్చాడు పోలీసు అధికారి కామేష్ రాయుడు.

రాణి అనుచరులైన మహిళలను పల్నాడు పోలీసు స్టేషన్ ప్రక్కన వున్న పోలీసు క్వార్టర్స్ లో అక్రమంగా నిర్బంధించి మహిళల చేతుల్లో గుండు సూదులు గుచ్చుతూ పైచాచిక ఆనందం అనుభవించే వాడు కామేష్ రాయుడు.

రాణి వ్యక్తిగత సహాయకులు, ఇంట్లో పనిచేసే పని మనుషులను కూడా పిట్టల దొర వదిలి పెట్టలేదు. కామేష్ నాయుడు చేత ఫోన్ చేయించి స్టేషన్ కు పిలిపించి, అక్రమంగా నిర్బంధించి రోజులకొలది కొడుతూ విచిత్రంగా ప్రవర్తించేవాడు. పిట్టల దొర ఆదేశాల మేరకు కామేష్ రాయుడు ఒక్కొక్కరి మీద 18 నుంచి 20 దాకా తప్పుడు కేసులు బనాయించాడు. ఈ కేసులు శ్రీకాకుళం నుంచి హిందూపురం వరకు వివిధ స్టేషన్ల లో FIR లు రిజిస్టర్ చేయించి ఒక్కొక్కరిని సుమారు 10 జైళ్ల వరకు తిప్పాడు. రాణి వీరి విడుదల కోసం పేరున్న సీనియర్ లాయర్లను పురమాయించి బెయిల్ వచ్చే టట్టు చేసింది. ఇది భారీ ఖర్చుతో కూడుకున్న పని.

ఎన్నికలలో పరాజయం పొందిన తరువాత తన ఇంటికి రాణి చేరుకున్న మరుక్షణమే, రాణి ఇంటి చుట్టూ 50 మంది పోలీసులను పురమాయించి రాణి ని బెదిరించాడు. కనీసం పని మనుషులు రాణి ఇంటికి వంట సరుకులు తీసుకొస్తున్నా రాణి ఇంటి లోపలకు అనుమతించే వాడు కాదు.

ఆ మరునాడు రాణి ధైర్యం చేసి కామేష్ రాయుడు చేతిలో గాయపడిన పార్టీ కార్యకర్తల ఇంటికి వెళ్లి, వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో, కామేష్ నాయుడు రాణి మీద దాడి చేశాడు.

బలవంతంగా రాణి కారును ఆపి ఆ కారు డోరు తీసుకొని అనుమతి లేకుండా రాణి కారు ఎక్కాడు. కారు ఎక్కిన మరుక్షణం రాణిని బెదిరిస్తూ ' నోరు తెరిస్తే కాల్చి పారేస్తాను' అని తన దగ్గర వున్న పిస్టల్ ను తీసి రాణి కణితి దగ్గర పెట్టి బెదిరించాడు.

నీవు పల్నాడు నియోజక వర్గంలో ఉండకూడదు, నీవు దేశం విడిచి వెళ్లి పోవాలి లేకపోతే పిట్టల దొర అనుచరులు నీవు ఎక్కడ వున్నా చంపేస్తారు అని చెబుతూ, పిట్టల దొరకు ఫోన్ చేసి స్పీకర్ ఆన్ చేశాడు. పిట్టల దొర రాణితో బూతులు మాట్లాడుతూ, నిన్ను నేను చంపేస్తాను, నీకు నా మీద ఎన్నికలలో పోటీ చేయడానికి ఎంత ధైర్యం అని రాయలేని మాటలు మాట్లాడాడు. నీవు పల్నాడు నియోజకవర్గం వదిలి వెళ్ళాలి, లేకపోతే నిన్ను నేను రోజూ నరకం చూపిస్తాను అని హెచ్చరించాడు పిట్టల దొర.

సార్ చెప్పినట్టు చేస్తే బ్రతికి బయట పడతావు లేకపోతే, నిన్ను నేనే చంపేస్తాను అని వార్నింగ్ ఇచ్చి కామేష్ రాయడు కారు దిగి వెళ్లి పోయాడు.

కామేష్ రాయుడు నెలకు సుమారు మూడు కోట్ల రూపాయల వరకు అక్రమంగా గంజాయి, గుట్కా, పేకాట ఆడిస్తూ దొరికిన కాడికి దోచుకొనే వాడు. పిట్టల దొర అడిగిన ప్రతి పని చేస్తూ తన అక్రమ సంపాదన మీద పూర్తిగా నిమగ్న మయి పోయాడు. కామేష్ రాయుడు చివరకు పల్నాడు నియోజకవర్గంలో కూటికి గతి లేక పడుపు వృత్తిని చేసుకుంటున్న వారిని కూడా వదిలి పెట్టలేదు.

కామేష్ రాయుడు ప్రతి వారం విశాఖపట్నం వెళ్ళి వస్తుంటాడు. దోచుకున్న సొమ్మును విశాఖపట్నంలో దాచుకుంటాడు. పల్నాడు నియోజకవర్గంలో పని చేసిన మొదటి సంవత్సరం లోనే రూ.30 కోట్ల రూపాయలు వెనకేసు కున్నాడు అని పోలీసు డిపార్టుమెంటు వారే చెప్పుకుంటూ ఉంటారు.

కామేష్ రాయుడు కు ప్రతి నెలా కప్పం కట్టి పేకాట నిర్వహించే వాళ్ళను రక్షిస్తూ, అతనికి తెలియకుండా పేకాట నిర్వహించే వాళ్ళ స్థావరాల మీద దాడి చేసి వాళ్ళ మీద కేసులు పెట్టి బాహ్యా ప్రపంచానికి అయన ఒక నీతి మంతుడుగా చిత్రీకరించు కుంటాడు.

తన పార్టీ ఆదేశాల మేరకు రాణి తన ఇంటి ముందు కార్యకర్తల సమావేశం పెట్టుకుంటుంటే, ఆ సమావేశం కు సంబందించిన ఫ్లెక్సీ లను ప్రింట్ చేయవద్దని పిట్టల దొర ఆదేశాల మేరకు కామేష్ రాయుడు ఫ్లెక్సీ ల వ్యాపారులను అందరినీ పిలిపించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశాడు. కామేష్ రాయుడు ఆదేశాలను ధిక్కరించి ఒక ఫ్లెక్సీల వ్యాపారస్తుడు రాణికి సంబందించిన ఫ్లెక్సీ లను ప్రింట్ చేసినందుకు, ఆ వ్యాపారస్తుడిని స్టేషన్ లో అక్రమంగా నిర్బంధించి కొట్టాడు.

ఒక నాడు, రెండు ముఠా గ్రూపులు కొట్టుకొని పల్నాడు స్టేషన్ కు వచ్చి ఒకరి మీద ఒకరు పిర్యాదు చేసుకున్నారు. ఆ మరునాడు ఆ రెండు గ్రూపులు రాజీ పడి వాళ్ళు ఇచ్చిన ఫిర్యాదును వాపసు తీసుకుంటామని కామేష్ రాయుడు కు విన్నవించుకున్నారు. పిర్యాదులు ఇవ్వడం వాపసు తీసుకోవడం అంతా మీ ఇష్టమేనా అని వాళ్ళను కామేష్ రాయుడు బెదిరించాడు. రాణి మీద మీరు కేసు పెడితే మీ కేసు వాపసు తీసుకోవడానికి అనుమాయిస్తాను లేకపోతే FIR చేస్తానని చెప్పాడు. దిక్కులేని పరిస్థితిలో వాళ్ళు కామేష్ రాయుడు రాణి మీద రాసి తీసుకొచ్చిన పిర్యాదు పేపర్ మీద సంతకం చేశారు. వెంటనే కామేష్ రాయుడు FIR చేశాడు.

కామేష్ రాయుడు చేస్తున్న దోపిడీని రాణి ప్రశ్నించకుండా ఉండాలనేది అతని ప్రయత్నం. రాణి మీద రాష్ట్రంలో ఎక్కడెక్కడ కేసులు పిట్టల దొర నమోదు చేయించాడో రాణి తెలుసుకోలేని పరిస్థితి.

కామేష్ రాయుడు పోలీసు స్టేషన్ న్యాయ స్థానాలుగా మార్చాడు, ఆయనే న్యాయ నిర్ణేత, అయన తీర్పే అంతిమ తీర్పు.

కామేష్ రాయుడు చేస్తున్న ఈ దురాగతాలకు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత పోలీసు అవార్డులు రివార్డులు పిట్టల దొర సిఫార్సు చేసి, ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి మరీ ఇప్పిస్తుంటాడు. గుండమ్మ జన్మదిన వేడుక వస్తే పోలీసు స్టేషన్ లో ఒక పండుగ వాతారణం సృష్టించి కేకులు కట్ చేస్తుంటాడు.

(41)

కొండవీడు ను కనుమరుగు చేయాలి

ఆశ్చర్యంగా ఈ ఎన్నికలలో రాణి సొంత గ్రామం అయిన కొండవీడులో పిట్టల దొరకు ఒక్క ఓటు కూడా పడలేదు. పిట్టల దొర కొండవీడు గ్రామ ప్రజల మీద పగ తీర్చుకోవాలని నిర్ణయించాడు. కోడలు MLA కాకాపోయినా, అధికారంలో లేకపోయినా వృద్ధుడు తన పనిలో తాను నిమగ్నమై దేవస్థానం మిగులు పని పూర్తి చేసే కార్యక్రమంలో ఉన్నాడు.

ఆ కొండవీడు గ్రామంలో పెద్దాయన నారాయణ కోడలు రాణి ఆనవాళ్లు కనిపించకూడదు అనే ఉద్దేశంతో మూఢత్వం, మూర్ఖత్వంతో దేవస్థానం తలుపులు మూసేయించాడు MLA పిట్టల దొర.

గుండమ్మ తన అనుచరుడైన శునకం ద్వారా రాణి మామ అయిన నారాయణ మీద దాడి చేయించింది. ఆ దాడిలో నారాయణ కారు ధ్వంసం అయ్యింది అంతేగాక నారాయణ కు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలతో కొంతకాలం నారాయణ మంచానికే పరిమితమయ్యాడు.

కొండవీడు గ్రామానికి ప్రభుత్వ రక్షిత మంచి నీరు పైపులు ఆపించాడు పిట్టల దొర. త్రాగు నీరు లేక కొండవీటి ప్రజలు నరకం అనుభవిస్తున్నారు.కొంత మంది గ్రామ ప్రజలు కొండవీటి గ్రామం వదిలి పారిపోయారు. దాహం కేకలు మొదలయ్యాయి. బిందె నీటి కోసం కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సివచ్చింది. అంతే కాకుండా ప్రభుత్వ పథకాలు, రేషన్ బియ్యం కూడా కొండవీడు గ్రామానికి నిలుపుదల చేశాడు.

రాణిని కొండవీడు గ్రామంలో ఏకాకిని చేయాలని నిర్ణయించుకున్నాడు పిట్టల దొర. రాణి కదలికలపై కామేష్ రాయుడు 24 గంటలు పర్యవేక్షణకు ఇంటెలిజెన్స్ అధికారులను పురమాయించాడు.

ఒక నాడు కామేష్ రాయుడు రాత్రి సమయంలో కొండవీడు గ్రామానికి తన సిబ్బందితో జీపులో వచ్చాడు. రాత్రి సమయం కావడంతో వీధి కుక్కలు హఠాత్తుగా ఒక్కసారిగా మొరగడం ప్రారంభించాయి. చిన్న చిన్న కుక్కపిల్లలు కూడా గొంతు బొంగురు పోయేట్టు అరుస్తున్నాయి.



ఆ వీధి కుక్కల కేకలు అతనికి చిరాకు తెప్పించాయి. అనూహ్యంగా కామేష్ రాయుడు తన దగ్గర వున్న లాఠీ తీసుకొని కొండవీడు గ్రామంలోని వీధి

కుక్కలను తరుముకుంటూ ఉరికాడు. వీధి కుక్కలను విచక్షణా రహితంగా వెంబడిస్తూ కొట్టాడు. తన హీరోయిజం ను వీధి కుక్కల మీద చూపించాడు.

ఒక్క సారిగా కొండవీడు వీధి కుక్కలు కామేష్ రాయుడు మీద తిరగ బడ్డాయి. కామేష్ రాయుడు ను వీధి కుక్కలు విచక్షణా రహితంగా కరిచాయి. వెంటనే తన సిబ్బంది ఆ కుక్కలను తరమడంతో అవి పారిపోయాయి.

కామేష్ తన బూటు విప్పి, కుక్క కరిచిన చోట బూటుతో కాసేపు కొట్టుకున్నాడు.

కుక్క కాటుకు చికిత్స కోసం వెంటనే సమీపంలో వున్న ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళాడు. ఆసుపత్రిలో యాంటీ రాబిస్ ఇంజక్షన్లు లేక పోవడంతో కామేష్ పల్నాడు హడావుడిగా గుంటూరు వెళ్ళి యాంటీ రాబిస్ ఇంజక్షన్లు చేయించుకున్నాడు.

గుండమ్మ మూడ నమ్మకాలు బాగా నమ్ముతుంది. గుండమ్మ సలహా మేరకు కానుగపప్పును నీళ్ల కాషాయం రోజుకు మూడు పూట్లా తాగేవాడు. వారం పాటు స్టేషన్ కు వెళ్ళలేదు. అంతే కాకుండా ఈ విషయం ఎవ్వరికీ చెప్పొద్దని తన సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాడు.

(42)

విధ్వంసం

పల్నాడు నియోజక వర్గంలో రాణి చేసిన అభివృద్ధి తాలూకు శిలా ఫలకాలను మొత్తం ద్వంసం చేయించాడు పిట్టల దొర. ప్రభుత్వ ఆస్తులను పిట్టల దొర ద్వంసం చేస్తున్నా కామేష్ రాయుడు ఏమి తెలియదు అన్నట్టుగా కళ్ళు మూసుకొని కూర్చున్నాడు.

రాణి సొంత నిధులతో పురపాలకసంఘం అనుమతితో కట్టించిన స్వాగత ద్వారాన్ని ద్వంసం చేసి పురపాలక సంఘం లో రాణి పేరు నుంచి తన పేరు మీదకు మార్చుకున్నాడు పిట్టల దొర. రాణి చేయించిన ప్రతి అభివృద్ధి పని నేనే చేశాను అని అబద్దాలు కళ్ళు మూయకుండా ప్రసంగాలు చేయడం మొదలు పెట్టాడు.

ఎవరికో పుట్టిన బిడ్డ, అది నా బిడ్డే అని కళ్ళార్ప కుండా అబద్దాలు ప్రచారం చేయడంలో సిద్ధహస్తుడు.

(43)

కటకటాల వెనక్కు మీనా

ఒక్కసారి కటకటాల వెనుకకు వెళితే జీవితం అల్లకల్లోలమవుతుంది. ఇది దుశ్శాసన పర్వం లాంటి పరిస్థితి. కుటుంబ సభ్యుల భుజం మీద తుపాకీ పెట్టీ రాణిని కాల్చాలని పిట్టల దొర పథకం.

మీనాను మానసికంగా, శారీరకంగా హింసించి ఆనందించడం మానవ లక్షణాలు కోల్పోయిన పిట్టల దొర చేసే వికృత క్రీడలో ఒక భాగం.



1. పెద్దాయనను గుంటూరు సబ్ జైలుకు పంపారు. మీనా మహిళ కావడంతో రాజమండ్రి మహిళా జైలుకు తరలించారు. జైలు అధికారులను సంప్రదించి గుండమ్మ మీనాకు రోజూ నరకం చూపించడం మొదలెట్టినది. గుండమ్మ ప్రోద్బలంతో కోర్టు వాయిదాలకు మీనా చేతులకు బేడీలు వేసి RTC బస్సుల్లో రాజమండ్రి నుంచి పల్నాడు కోర్టుకు తీసుకొచ్చేవారు.
2. సామజిక మాధ్యమాలలో మీనా ఫోటోలను చూసి రాణి కుటుంబం చలించిపోయారు. గుండెలను మెలిపెట్టే దృశ్యాలు అవి. ఆ దృశ్యాలు చూసిన వారికి కంట తడి పెట్టించాయి. అవి కొండవీటి గ్రామ ప్రజల ఒళ్ళు జలతరించిన ఘడియలు.
3. మీనా తన భాదను పంటి బిగువున భరిస్తుంది.
4. మూడు నెలలు జైలు జీవితం అనుభవించిన మీనా బెయిలు మీద విడుదలై అమెరికాకు వెళ్ళిపోయింది. కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొని, ఆ తరువాత చంటికి ఫోన్ చేసి కొండవీడు గ్రామం గురించి వాకబు చేసింది.
5. చంటి ని ప్రేమించడంతో, తన మీద మరియు పెద్దాయన మీద చంటి కేసు పెట్టాడనే నమ్మకం ఉంది. చంటిని పిట్టల దొర బెదిరించి కేసు పెట్టించారని మీనాకు తెలుసు. కేసు విషయంలో చంటి మీద జాలి తప్ప కోపం ఏనాడూ లేదు.

(44)

దేవస్థానంలో కటిక చీకటి


విష సంస్కృతికి పిట్టల దొర కొనసాగిస్తూనే ఉన్నాడు. నియంతల అరాచకాలు ఎలా వుంటాయో కొండవీడు మరియు పల్నాడు ప్రజలకు దేవస్థానం సంఘటనతో పరిచయం చేశాడు పిట్టల దొర.

నోరు తెరిస్తే పిట్టల దొర తప్పుడు కేసులు పెట్టి కటకటాల వెనుకకు నెట్టేస్తాడనే భయోత్పాతంతో కొండవీటి గ్రామ ప్రజలు నోరు మెదపడం లేదు. భుజం భుజం కలిపి అండగా ఉండాల్సిన సమయంలో కొండవీటి గ్రామ ప్రజలు మొహం చాటేసి తోక ముడిచారు.

రోజూ కళ కళ లాడే దేవస్థానం మూసివేయడంతో ఆ దేవస్థానం పూజారులకు జీవనోపాధి కోల్పోయారు. వాళ్ళు పస్తులు ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏ గ్రామంలో ఎవ్వరూ దేవస్థానం పూజారులతో మాట్లాడటం లేదు. దేముడికి దీపం, నైవేద్యం అన్ని కార్యక్రమాలు ఆపేయించి తలుపులు మూయించాడు పిట్టల దొర.

ఆకలి బాధ తట్టుకోలేక ఒకరోజ రాత్రి సమయాన ఇంట్లో భార్య పిల్లలకు చెప్పకుండా గ్రామంలో భిక్షాటనకు వెళ్ళాడు పెద్ద పూజారి. పూజారిని చూసిన గ్రామ ప్రజలకు జాలి కలిగింది కాని ఎవ్వరూ ముందుకు వచ్చి సహాయం చేయడానికి సాహసించలేదు. ఒకవేళ సహాయం చేస్తే శునకం తప్పుడు పోలీసు కేసులు పెట్టిస్తాడనే భయం. ఆ రోజ రాత్రి ఆకలితోనే నిద్ర పోయారు పూజారి కుటుంబం.

జైలులో వున్న పెద్దాయన అయిన నారాయణ బాధపడతాడని, ఆయన ఆరోగ్యం క్షీణిస్తుందనే బాధతో కుటుంబ సభ్యులు ఎవ్వరూ గ్రామంలో జరుగుతున్న అణచివేత గురించి పెద్దాయనకు చెప్పలేదు. దేముడు దయతలచి ఆ మరునాడే జైలు నుంచి విడుదలయ్యాడు పెద్దాయన నారాయణ. కొండవీడు గ్రామంలోకి రాగానే ఆతృతగా తనకు ఇష్టమైన తన దేవస్థానానికి వెళ్ళి గాలి గోపురం తలుపులు తెరిచాడు.



మూడు నెలలుగా మూసి వున్న గుడి చూసి ఆశ్చర్య పోయాడు... దేవస్థానం ప్రక్కన ఉన్న పూజారి ఇంటికి వెళ్ళాడు. అప్పటికే వారు కడుపు నిండా భోజనం చేసి వారం అయ్యిందని తెలిసింది. నారాయణ వెంటనే వారికి భోజనం సదుపాయం ఏర్పాటు చేశాడు.

దేవస్థానంలో నారాయణ మరియు రాణి పేరుతో వున్న శిలాఫలకాలు అన్నీ శునకం ధ్వంసం చేయించాడు. నారాయణ కుటుంబం ఆనవాళ్ళు ఎక్కడా కనపడకుండా శునకం చేశాడు.

దేవస్థానం మైకు తీసుకొని ఈ రోజ సాయంత్రం నుంచి దేవస్థానంలో భజన కార్యక్రమం పెడుతున్నాం... ప్రతి ఒక్కరు గుప్పెడు బియ్యం లేదా గుప్పెడు గింజలు లేదా గుప్పెడు కూర గాయాలు... గ్లాసు పాలు అయినా తేవాల్సిందిగా ఆదేశించాడు. కొండవీడు వ్యవసాయ ఆధార గ్రామం కావడంతో, రైతులకు వారి పంట పొలాలలో ఏది పండితే అది, భక్తుడి చేతులో పట్టేంత తీసుక రమ్మని విన్నవించాడు నారాయణ. నారాయణ గొంతు విన్న కొండవీడు ప్రజలకు ఆనందం వేసింది. వారికి ధైర్యం వచ్చింది.

దేవస్థానంలో పెద్ద పెద్ద డబ్బాలు ఏర్పాటు చేసాడు. నారాయణ వచ్చాడని తెలుసుకొని, ధైర్యం తో కొండవీడు గ్రామ మహిళలు సాయంత్రం గుప్పెడుతో దేవస్థానం వచ్చి ఆ యా పాత్రలలో

వేసి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండమ్మ ప్రధాన అనుచరుడు శునకం తన అనుచరులతో దేవస్థానానికి గొడవ పడడానికి వచ్చాడు అక్కడ వున్న వృద్ధులు, మహిళలు చేస్తున్న భజన కార్యక్రమం చూసి దేవస్థానం బయటే వచ్చిన శునకం అనుచరులు ఆగిపోయారు.

ఊర కుక్క బుద్ధి కలిగిన శునకం వెను వెంటనే గుడమ్మకు కొండవీడు గ్రామ దేవస్థానంలో జరుగుతున్న తతంగం మొత్తం చేరవేశాడు. గుండమ్మ ప్రభుత్వ దేవస్థానం అధికారులను పిలిపించి పూజారులకు షో కాజ్ నోటీసులు అందజేయించింది. ఆ షోకాజ్ నోటీసులు రాష్ట్రమంతా వైరల్ అయ్యాయి. రాష్ట్రంలో ప్రజలు పిట్టల దొర దౌర్జన్యాలు చర్చించుకుంటున్నారు.

శునకం ను అనరాని మాటలు అన్నది గుండమ్మ. సోషల్ మీడియాలో ఎవరయితే పూజారులకు ఇచ్చిన షా కాజ్ నోటీసులు పోస్టు చేశారో వారందరి మీద గుండమ్మ కేసులు నమోదు చేయించింది.

పల్నాడు నియోజక వర్గంలోని పేకాట క్లబ్బులు, లిక్కర్ షాపులు, లిక్కర్ బెల్ట్ షాపులు గుండమ్మ స్వయంగా తన అనుచరుల చేత నిర్వహిస్తుంది. వీటి ద్వారా వారానికి సుమారు ఐదు కోట్ల ఆదాయం ఆర్జిస్తోంది.

గుండమ్మ మరియు పిట్టల దొర బాదుడే బాదుడు కు రాణి అడ్డు పడుతుందేమో అని మరో ఆలోచనతో రాణి మీద, రాణి కుటుంబ సభ్యుల మీద, పల్నాడు నియోజక వర్గంలో నోరెత్తే ఎలాంటి వ్యక్తి నైనా కామేష్ రాయుడిని ప్రయోగించి కేసులు నమోదు చేసి జైలు కు పంపుతుంటాడు.

(45)

నిశబ్ద ప్రళయం

ఎంతో మంది పేద ప్రజలకు సహాయం చేద్దామని రాజకీయాలలోకి రావడం తప్పా ?

నెత్తి మీద పట్టుమని పది రూపాయలు పెట్టినా చెల్లని పిట్టల దొర కోట్లకు పడగలెత్తి పేద ప్రజలను దోచుకొని వేల కోట్లకు పడగలెత్తి వారిని హింసిస్తుంటే చూస్తూ ఊరుకొని ఉండాలా?

మనం ఉన్నది గురుత్వాకర్షణ శక్తి వున్న గ్రహం మీద! పైకి వెళ్లిన ప్రతీది తప్పక కింద పడాల్సిందే! తప్పదు. వస్తువులైనా, మనుషులైనా. కింద అందరినీ కలిపేది మానవత్వం. కింద వున్న వారిని, పైకి లేచిన వారినీ-పైకి లేచి కింద పడిన వారిని-అందరినీ! ప్రపంచంలోని అన్యాయం చూస్తూ ఉండకూడదు. అది మన వెలుగుల్ని స్వాహా చేస్తుంటే అసలే ఒప్పుకోగూడదు. ఆ లక్షణమే మనం బ్రతికి ఉన్నామని చెప్పుకోవడానికి ఒక సాక్ష్యం!

రాజకీయాలు రొచ్చు, అది ధనబలం, కండబలం, కులబలం ఉన్నవారి విలాసం. ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించాలనే మేధావుల మాటలు, ప్రవచనకర్తల ఉపదేశాలు కేవలం వినడానికే తప్ప ఆచరించడానికి అవకాశం లేని పరిస్థితులు దాపురించాయి.

ప్రతివాడు ఈ వ్యవస్థ పూర్తిగా చెడిపోయిందని, వ్యవస్థ మారాలంటాడు గాని తాను మారాడనికి ఏ మాత్రం ప్రయత్నించడు. ఇంకా వ్యవస్థ ఎలా మారుతుంది. మనుషుల సముదాయమే వ్యవస్థ. మనిషి మారకుండా ఎలా అవుతుంది.

జీవితాంతం కష్టపడి సమాజంలో మంచి పేరు తెచ్చుకున్న నారాయణ ఒక్క ఐదు సంవత్సరాల కోడలు ప్రత్యక్ష రాజకీయాలలోకి రావడంతో, రాజకీయ లబ్ది కోసం ఆ వృద్ధుడిని అనరాని మాటలు అన్నారు. తిట్ట కూడని బూతులు తిట్టారు.

స్వామి తనకున్న తెలివి తేటలతో తన స్వగ్రామంలోని వందల మందికి కొత్త జీవితాన్ని ఇచ్చాడు, స్వామి చేసిన సహాయం ద్వారా కానీ, రాణి పేరు చెప్పుకొని గాని కొన్ని కోట్ల ఆస్తులు సంపాదించుకొన్న వాళ్ళు చాలా మంది ఉన్నారు.

స్వామి కంపెనీలలో గాని, స్వామి కుటుంబముతో సహవాసం చేసిన వారు గాని, ప్రతి ఒక్కరూ మూడు అంతస్తుల బిల్డింగ్ లు కట్టుకున్నారు, వారి తెలివితేటలతో వారికి దొరికిన ప్రతీ అవకాశాన్ని అంది పుచ్చుకున్నారు.

పల్నాడు నియోజకవర్గంలో స్వామి సంపాదించిన డబ్బు చేరని ఇల్లు లేదు. స్వామి కుటంబం ద్వారా ఎక్కువ లబ్ధి పొందిన వారు స్వామి కుటుంబం మీద ఎక్కువ నిందలు వేశారు. కొంచం తక్కువ తిన్నవారు తక్కువ నిందలు వేశారు.

ఐదేళ్లుగా రాణి కుటుంబాన్ని దోచుకున్న వాళ్లకు దోచుకున్నంత, ప్రతి ఆరు నెలలకు ఒక కొత్త బ్యాచ్ పంచన చేరేవారు, కుటుంబ కలహాలు కొందరు సృష్టించే వారు, రాణి కుటుంబాన్ని ముక్కలు చక్కలు చేసి, కలహాలు సృష్టించి అందిన కాడికి అందినంత దోచుకున్నారు. రాణి కుటుంబ సభ్యులు ఒకరి మొహం చూసుకోలేని పరిస్థితి తెచ్చారు.

పిట్టల దొర రాణి కుటుంబాన్ని హింసిస్తుంస్తుంటే లబ్ధి పొంది కోట్లు సంపాదించుకున్న వాళ్ళు మొహం చాటేశారు. స్వామి కష్టపడి 24 గంటలు పని చేసి, తన శక్తిని మరియు ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి, నీతిగా నిజాయితీగా, ఒక్కరిని కూడా మోసం చేయకుండా తన తెలివి తేటలతో సంపాదించిన ఆస్తులన్నీ కరిగి పోయినాయి. రాణి చుట్టుపక్కల వున్న వాళ్ళు ఆస్తులన్నీ పెరిగి పోయినాయి.

(46)

కరిగిస్తే కొండలైన కరిగిపోతాయి.

ఒక సారి ఆలోచిస్తే, ఈ NRI లు రాజకీయాల లోకి ఎందుకు వస్తారు? కీర్తి ప్రతిష్టల కోసమా? ఇంకా సంపాదించడం కోసమా?

కీర్తి ప్రతిష్టలు అయితే రావు. NRI ల ను మన రాజకీయ వ్యవస్థ ఒక ATM గానే చూస్తారు. మన రాజకీయ వ్యవస్థలో ధన దాహం ఎక్కువ, ఆ దాహం అపరితమయినది.

NRI లు వచ్చి సమాజంలో రాజకీయ వ్యవస్థను మార్చాలను కోవడం పొరపాటు. రాణి పల్నాడు నియోజకవర్గంలో రాజకీయంగా అణగారిన వర్గాల వారిని చెర తీసి అధికార పదవులు ఇచ్చి, స్థానిక ఎన్నికలలో తన సొంత నిధులతో వాళ్ళను గెలిపించి ఉన్నత స్థానంలో నిలబెడితే, రాణి ఓడిపోయిన మరు క్షణమే పిట్టలదొరకు అమ్ముడు పోయి, ఆయన ఆదేశాల మేరకు పత్రికా సమావేశాలు పెట్టి రాణి ని అనరాని మాటలు అని, రాయలేని నిందలు వేయడం ఎంత వరకు సబబు?

మన రాజకీయ వ్యవస్థలో మహిళలు అంటే చులకనగా చూస్తారు. బడుగు బలహీన వార్గల మహిళలు అంటే ఇంకా ఎక్కువ చులకన. రాణి 'జాతి మత, కుల వర్ణ, వర్గ, స్త్రీ, పురుష విభేదాలకు అతీతమైన పరిపాలన సాగించిందనేది నిజం.

NRI రాజకీయాలలోకి వచ్చి సంపాదించడం అనేది జరిగే పని కాదు. మన రాజకీయ వ్యవస్థ NRI లను లూటీ చేసి, అడిగితే అట్రాసిటీ కేసులు పెట్టి భయబ్రాంతులకు గుర్తై చేసి దేశం విడిచి పారి పోయేటట్టు చేస్తారు.

రాణి కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టింది ఎవరు?

కష్టాలు కొనుక్కోవడానికి రాజకీయాలలోకి రావాలా?

రాజకీయాలలోకి వచ్చి సాధించినది ఏమిటి?

పోలీసుల లాఠీ దెబ్బలు తన కూతురు మీనా మరియు రాణి తినాల్సిన అవసరం ఏమిటి ?

జైలులో కూతురు మీనా చిప్ప కూడు తినాల్సిన గతి ఎందుకు పట్టింది ?

రాజకీయాలలోకి కొత్తగా రాబోయే ప్రతి NRI, నేను చాలా తెలివి గల వాడిని, నాకే అంతా తెలుసు, గతంలో వచ్చిన వాళ్ళు సరిగ్గా చేసుకోలేదు. నేను బాగా ఆర్గనైజ్ చేసుకోగలను అని అనుకుంటాడు. మన రాజకీయ నాయకులు వేసే ఎత్తుగడలు ఏ పుస్తకాలలో రాసి వుండవు. వాళ్ళ సిలబస్ వేరు. వాళ్ల రాజకీయాలలోకి నీవు తొంగి చూడనంత కాలం, నీ డబ్బు చూసి నీకు

మర్యాదలు ఇస్తారు, NRI అనే వ్యక్తి రాజకీయాలలోకి వస్తున్నాడు అని తెలిసిన మరు క్షణం, ఒక్కొక్కడు వాడి కార్డులు తీసుకొచ్చి నీ ATM లో స్వైప్ చేయడం మొదలెడతారు.

మన స్వదేశీ రాజకీయ నాయకులంత తెలివి కలిగిన వాళ్ళు, ఈ భూ ప్రపంచంలో ఎక్కడా ఉండరు అనే సంగతి తెలుసుకొనే లోపే NRI అకౌంట్ క్లోజ్ అయిపోతుంది. దానం చేసే స్థాయి నుంచి అప్పు తీసుకొనే స్థాయికి దిగజారుతారు.-

ఇవన్నీ అర్ధం చేసుకున్న రాణి, తన ఆరోగ్యం కూడా క్షీణించడంతో, వెంటనే అమెరికా ప్రయాణం అయ్యింది. మానసిక వత్తిడికి గుర్తైన రాణి ఇండియాకు తిరిగి రాకూడదు అనే నిర్ణయం తీసుకుంది. రాజకీయ నాయకుల ఫోన్ నుంబర్లు అన్నీ అమెరికా ప్రయాణ సమయంలో విమానంలోనే బ్లాక్ చేసేసింది. అమెరికా వెళ్లిన తరువాత మరొక ఫోనే నెంబర్ తీసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించింది.

(47)

రగులుతున్న అగ్ని పర్వతం

బంగారు సింహాసనంపై ఒక కుక్కను కూర్చోబెట్టి, మంచి ముహూర్తాన పట్టాభిషేకం చేసినా, అది దాని పాత స్వభావాన్ని (కుక్క స్వభావాన్ని) ఎలా మర్చిపోగలదు? అంటే స్వభావసిద్ధమైన గుణాలు అంత తేలికగా మారవు అని వేమన చెబుతారు.

పిట్టల దొర కక్ష సాదింపులకు తట్టుకోలేక రాణి అమెరికా వెళ్లిన సంగతి తెలుసుకున్న పల్నాడు ప్రజలు నివురుగప్పిన నిప్పులా ఉన్నారు. ఒక మతానికి సంబందించిన ప్రార్ధనా మందిరానికి పల్నాడు మున్సిపాల్టీ కుళాయి నీరు ఆపించింది గుండమ్మ. వాళ్లు గుక్కెడు నీళ్లకు నోచుకోలేక ఇబ్బందులు పడ్డారు. ఈ సంఘటనతో ఆ మతం పెద్దలు ఆశ్చర్యానికి గురయ్యారు. రాణి కుటుంబంతో సంబంధం వున్న ప్రతి ఒక్కరిని ఏదో విధంగా హింసిస్తున్నాడు

పిట్టల దొర మరియు గుండమ్మ ఆగడాలను ఇంకా సహించేది లేదు అని బహిరంగ ప్రకటన చేశారు మత పెద్దలు.

పిట్టలదొర పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయారు. ఇప్పటికే పిట్టల దొరను సుమారు 30 ఏళ్ళు మోశారు పల్నాడు ప్రజలు. అతి తొందరలోనే అతనిని సాగనంపి, వారి ఆశయం నెరవేర్చుకోవడానికి మహా వెళ్ళవులా ప్రజలు ముందుకు రావడానికి ధైర్యంగా చేస్తున్నారు. ఆ వెల్లువను ఆపడం ఎవరి తరం?

పల్నాడు నియోజకవర్గ మత పెద్దలు, కొండవీడు దేవస్థానం పూజారులు అందరూ కుల మతాలకు అతీతంగా ఒక రహస్య సమావేశం ఏర్పాటు చేసి రాణిని మరలా పల్నాడు నియోజకవర్గానికి రప్పించాలి అని ఒక నిర్ణయం తీసుకున్నారు. ఒక పత్రికా విలేకరి పిట్టల గుండమ్మ అనుచరుల చేతిలో హతం అవ్వడం, కృష్ణ అనే పత్రికా విలేఖరిని చనిపోయే వరకు కొట్టి, చనిపోయాడు అని కాలువ గట్టు మీద వదిలేసిన సంఘటనలు పల్నాడు విలేకరులు మరచిలేక పోయారు. విలేకరులు కూడా మత పెద్దలతో జత కట్టారు.

వీరందరితో పాటు కొండవీడు గ్రామ ప్రజలు అందరూ రాణి ఫోన్ నెంబర్ తీసుకొని ఆమెను సంప్రదించడం మొదలు పెట్టారు. అందరూ ఒక్కొక్కరి తరువాత మరొకరు రాణి కి ఫోన్ చేసి వాళ్ళు పడుతున్న ఇబ్బందులను వివరించడం జరిగింది. నేను నీ వెంబడి ఉండి నిన్ను నేను గెలిపిస్తాను అని దేవస్థానం ప్రధాన పూజారి హామీ ఇచ్చాడు. మత పెద్దలు కూడా పూర్తి స్థాయిలో రాణిని గెలిపిస్తామని భరోసా ఇచ్చారు.

జరగబోయేది ప్రజల ఎన్నిక అని అందరూ ముక్త కంఠంతో చెప్పడంతో రాణి అమెరికా నుంచి పల్నాడు నియోజకవర్గంలో పిట్టల దొర మీద రాజీ లేని పోరాటం చేయాలని నిర్ణయిచుకొని అడుగు పెట్టింది.

పిట్టల దొర ఆకలి గొన్న రాబందువులా విరుచుకుపడటం మొదలు పెట్టాడు. రాణి తిరిగి రాకతో హీటెక్కిన పల్నాడు రాజకీయం శ్రామిక వర్గంతో పాటు ప్రతి కులాన్ని, మతాన్ని, వివిధ సంఘాలను ఏకం చేసింది.

(48)

ఎన్నికల ప్రచారం

పల్నాడు నియోజకవర్గంలో ఎన్నికల పర్వం ఇప్పుడు కాక పుట్టిస్తుంది రాణి సైతం ఢీ అంటే ఢీ అన్నంతగా పోటీపడుతుంది. ఓటర్లను ఆకర్షించేందుకు పిట్టల దొర మరియు రాణి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. రాణి పేరు గల ఇద్దరు మహిళల చేత పిట్టల దొర ఎన్నికల నామినేషన్ వేయించాడు. పల్నాడు ప్రజలను తిక మక కు గురిచేసి ఓట్లను చీల్చడానికి పిట్టల దొర పన్నిన కుట్ర.

పల్నాడు ప్రజలు రాణి తో అడుగులో అడుగు వేసి తన వంతు కర్తవ్యాలను ఎన్నికల ప్రచారానికి నెరవేరుస్తున్నారు. పిట్టల దొర చేసే సామాజిక దురాగతాలను, అన్యాయాలను, అక్రమాలను, అవినీతిని, తన మీద కక్ష సాధింపు చర్యలను రాణి ప్రజలకు వివరించింది. పల్నాడు ప్రజలకు ప్రశ్నించే తత్త్వం రాణి నేర్పింది. కష్టజీవుల కన్నీళ్లు తుడిచింది.

'దొరా! నీ బాంచెన్' అన్న దగ్గర నుంచి ' దొరా! నీ సావు మూడింది' అని రాణి పిలుపునిచ్చింది.

పిట్టల దొర రాణికి మతి భ్రమించింది, ఆమెను పిచ్చాసుపత్రిలో చేర్పించాలి అని ఘాటుగా విమర్శించడంతో పాటు ప్రజలను రెచ్చ కొట్టడం, విద్వేష ప్రసంగాలు, విష పూరిత భాషతో ఉపన్యాసాలు చేయడం నిత్యకృత్యమైంది. పల్నాడు ప్రజలు విసుగు చెంది పిట్టల దొర ఎన్నికల ప్రచార ర్యాలీ మీద చెప్పులు మరియు రాళ్లు విసిరారు. పిట్టల దొరకు తత్త్వం బోధపడుతుంది.

పల్నాడు సామాన్య ప్రజలు, రైతుబిడ్డలు, వ్యవసాయ కూలీలు, పత్తిమిల్లులలో పని చేసే కార్మికులు, యువకులు, విద్యార్థులు రాణికి మద్దతుగా స్వచ్ఛందంగా పల్నాడు వీధుల్లో ప్రచారం మొదలెట్టారు.

దొంగ హామీలతో, వక్ర మార్గంలో పిట్టల దొర తన ప్రచారాన్ని మొదలెట్టాడు. దీనికితోడు, డబ్బు, బెదిరింపులు, రాజకీయ అవకాశవాదం ఈ ఎన్నికలలో గతంలో కంటే పెద్ద పాత్రను పోషిస్తున్నాయి. రాణి మీద బురద చల్లదానికే పిట్టల దొర ఎక్కువ సమయం కేటాయించాడు. మోకాలుకూ ఆయన బోడిగుండుకూ ముడి పెట్టే కధనాలు సోషల్ మీడియాలో పిట్టల దొర అనుచరులు వడ్డి వార్చుతున్నారు. రాణి పదునైన వ్యూహంతో... ప్రతీకారం దిశగా ఒక్కో అడుగు వేస్తుంది.

పిట్టల దొర ప్రతి ఎన్నికల ప్రచార సభ విఫలమవుతుంది. ఆయన ప్రజలను ఏ మాత్రం ఉత్తేజ పరచలేకపోతున్నారు. విచ్చల విడిగా డబ్బు ఖర్చు చేసి ప్రజలను తీసుక రాకలిగినప్పటికీ వారి నుంచి పెద్దగా స్పందన రావడం లేదు. పిట్టల దొర వచ్చాడు పోయాడు అన్నట్టుగా పిట్టల దొర ఎన్నికల ప్రచారం సాగుతున్నది. ఎన్నికల ప్రచారం చివరి దశకు వచ్చే సరికి ఓట్లు అడగడానికి కూడా భయపడే పరిస్థితి వచ్చింది. పిట్టల దొరను ప్రజలు కొన్ని గ్రామాల్లోకి అనుమతించలేదు. ఊరి పొలిమేరల్లోనుంచే వెనక్కి పంపారు.

ఎన్నికలకు రెండు రోజుల ముందు పిట్టల దొర రాణి కుటుంబం నివాసాలపై ఎన్నికల అధికారుల చేత దాడి చేయించాడు. ఎన్నికల ఖర్చుల కోసం సమీకరించుకున్న నిధులను స్వాధీనం చేయించాడు. తన అధికార బలంతో రాణిని ముప్పేట ముప్పు తిప్పలు పెడుతున్నాడు. కానీ రాణి కనీసం తొణకడం లేదు.

రాణి ఏ గ్రామంలో రోడ్ షో చేసినా ప్రజలు పూల వాన కురిపించేస్తున్నారు. మేళ తాళాలు, దేశభక్తి గీతాలాపనలు, నినాదాలు షరా మామూలుగా మిన్నంటాయి.

(49)

కామేష్ లాండ్రీ లేడి

కామేష్ రాయుడి మీద ACB అధికారులు మెరుపు దాడి చేశారు. కామేష్ దండుకున్న సొమ్ము తన చేతులతో ముట్టుకోకుండా సహజంగా తగు జాగర్తలు తీసుకుంటాడు. తన దగ్గర ఒక హోం గార్డును ఆంతరంగిక సహాయకుడిగా నియమించుకున్నాడు. ప్రతి రోజు స్టేషన్ కు వచ్చే అవినీతి పాపం సొమ్మును తన ఆఫీసు టేబుల్ క్రింద ఉండే డస్టు బిన్నులలో పడేయమని

చెప్పేవాడు.

కామేష్ నివాసంలో పని చేసే లాండ్రీ లేడీ ని తను పని చేసే స్టేషన్ లో తన ఆఫీస్ రూం క్లినింగ్ చేయడానికి నియమించుకున్నాడు. కామేష్ స్టేషన్ ఆఫీసు రూం లాండ్రీ లేడీ మాత్రమే శుభ్రం చేయడానికి అనుమతి వుంది.కామేష్ ఎల్లప్పుడూ కామంతో పరి తపిస్తుంటాడు.

పల్నాడు స్టేషన్ లో పని చేసే క్లీనింగ్ లేడి ప్రతి రోజ ఆ డస్ట్ బిన్ ను క్లీనింగ్ పేరుతో బయటకు తీసుకొచ్చి, స్టేషన్ సమీపంలో ఉన్న చెత్త కుండీ దగ్గర తను పార్క్ చేసే స్కూటీ లోకి చేర్చేది. అక్కడ నుంచి తన ఇంటికి ప్రతి రోజూ ఆ డబ్బును తీసుకెళ్లి తన దగ్గర దాచేది.

కామేష్ ఆ సొమ్మును వారానికి ఒక సారి విశాఖపట్నం చేర్చేవాడు. ఈ క్రమంలో కామేష్ ఆ మహిళ ను డబ్బుతో లోపరుచుకొని ఆమెతో అక్రమ సంబందం నెరిపేవాడు. ఆ మహిళే తన నివాసంలో కూడా లాండ్రీ పనులు చేస్తుండేది. పెద్ద అంద గత్తెమి కాదు.

కామేష్ సతీమణి విశాఖపట్నం వెళ్ళినప్పుడల్లా తను సరసాలు సాగిస్తుండేవాడు. అప్పుడప్పుడు ఆమె భర్త లేని సమయంలో ఆమె ఇంటికి వస్తూ పోతూ వుండేవాడు. అక్రమ సంబంధాలు ఎన్నాళ్ళో దాగవు. లాండ్రీ లేడికి కామేష్ కు వున్న అక్రమ సంబంధం పల్నాడు లో గుప్పుమంది.

లాండ్రీ లేడికి మరియు ఆమె భర్తకు మనస్పర్థలు రావడంతో, లాండ్రీ లేడీ భర్త ఒక రోజ ACB ఉన్నతాధికారులను రహస్యంగా సంప్రదించి కామేష్ దోచుకొన్న సొమ్ము ఎక్కడెక్కడ ఏ విధంగా దాచేవాడో పూస గుచ్చునట్టు చెప్పేశాడు.

ACB అధికారులు పూర్తిగా ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి, పల్నాడు పోలీసు స్టేషన్ మీద దాడి చేసి కామేష్ నాయుడును పట్టుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో వుండడటంతో, పిట్టల దొర చక్రం తిప్పడంతో కామేష్ నాయుడును ఎలక్షన్ కమీషన్ ఉన్నతాధికారులు అరెస్టు చేయకుండా ఎన్నికలు అయిపోయే వరకు కామేష్ ను విధులు నిర్వహించడానికి అనుమతించారు.

(50)

ఎన్నికల రోజ

ఈ ఎన్నికలలో భారీగా పోలింగ్ అయ్యింది. పల్నాడు నియోజకవర్గ ప్రజలందరూ రోడ్ల మీదకు వచ్చారు. ప్రజలందరూ కసిగా, గుంపులు గుంపులుగా ఒక వివాహ ఫంక్షన్ కు వెళుతున్నట్టుగా కలసికట్టుగా భారీ స్థాయిలో ఎన్నికల పోలింగ్ కేంద్రం దగ్గర నిలబడి ఉన్నారు.

పిట్టల దొర అనుచరులు కను చూపు మేరా కనిపించలేదు. పిట్టల దొరను ఓడించడానికి ఇదే సరయిన సమయం అనుకున్నారు పల్నాడు ప్రజలు.

పల్నాడు నిరుద్యోగ సైన్యం కదిలింది. కాయ్ రాజా కాయ్ అని బెట్టింగ్ రాయుళ్లు కోట్ల రూపాయల బెట్టింగ్ లు మొదలు పెట్టారు. అందరూ రాణి వైపు బెట్టింగ్ పెడతానికి మొగ్గు చూపుతున్నారు. పిట్టల దొర గెలుస్తాడు అని ఒక్కరు కూడా బెట్టింగ్ పెడతానికి సాహసం చేయడం లేదు.



ఓటమి భయం కలగనేకూడదు. కలిగిందంటే వదలదు. అనుమానం పెను భూతం అవుతుంది. అలాంటి సమయంలో ఎంతటి మహానుభావుడైన అడ్డదార్లు వేడుకుతాడు. పిట్టల దొరకు దిక్కు తోచడం లేదు. గెలవడానికి ఎన్ని రకాలుగా అడ్డదారులు వెదుకుతున్నా అన్ని దారులు మూసుకపోయినాయి. ఎన్నికల రోజు పరాజయ నీలి నీడలు కనిపిస్తున్నాయి. పిట్టల దొర పైకి మేకపోతు గాంభీర్యం నటిస్తున్నా ఓటమి భయాన్ని దాచలేక పోతున్నాడు. ఆఖరికి పిట్టల దొర కంచుకోట బీటలు వారుతున్నది.

పిట్టల దొర చుట్టూ రాణి పన్నిన పద్మవ్యూహం కనిపిస్తుంది. ఎన్నికల రోజు పిట్టల దొరను గ్రామాల్లోకి ప్రజలు రానియ్యడం లేదు. పిట్టలదొర ఒంటరి వాడైయ్యాడు.

తగ్గేదే లే అని రాణి మద్దతు దారులు ఏకపక్షంగా శాంతియుతంగా, ఎన్నికల కేంద్రాల ముందు బారులు తీరారు. పల్నాడు ప్రజలు సంపూర్ణంగా రాణికి ఓటు వేశారు. ప్రతి మహిళ, ప్రతి వృద్ధుడు , ప్రతి వికలాంగుడి ఓటు రాణికి పడింది. ప్రతీ బడుగు బలహీన వర్గాల ఓటు రాణికి పడింది. రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగింది. ఎగ్జిట్ పోల్స్ అన్నీ రాణి నూటికి నూరు శాతం గెలుస్తుందని తెలియజేశాయి.

(51)

ఊపిరి పీల్చుకో

పల్నాడు ప్రాంతమా! మళ్ళీ ఊపిరి పీల్చుకో అంటూ రాణి తిరిగి ఎన్నికై చరిత్ర సృష్టించింది. ఒక ప్రభంజనం వలే సుమారు 25 వేల మంది అందులో మహిళలు పిట్టల దొరను దొమ్మేస్తు పోస్తూ పిట్టల దొర వున్న అతని నివాసం వైపు ఆయనమయ్యారు. వీరిలో పిట్టల దొర చేతిలో మోసపోయిన పత్తి రైతులు, ఫైనాన్స్ కంపెనీ బాధితులు, విలేకరులు, పూజారులు, మత పెద్దలు,

పోలీసు స్టేషన్ లో అక్రమ నిర్బంధానికి గురైన వారు ఉన్నారు.

ఈ ప్రభంజనం ముందు వరుసలో పిట్టల దొర చేతిలో అతి దారుణంగా మోసగించబడ్డ వ్యాపరస్తులు వున్నాడు. నివాసంలో వున్న పిట్టల దొరను ఎవరు ఏమి చేశారో తెలియదు. పిట్టల దొర పాపం పండి, పల్నాడు ప్రజల ఉసురు తగిలి అశేష జనం మధ్య గాలి ఆడక రక్తపు మడుగులో ప్రాణం విడిచాడు. పిట్టల దొర మరణం ఒక మిస్టరీగా మారింది.

పిట్టల దొర మరణం పల్నాడు నియోజకవర్గం అంతా దావానంలా వ్యాపించింది. రాణి చేతిలో ఓటమి తట్టుకోలేక ఆత్మహత్య, గుండెపోటా, మృతికి ఇంకేమైనా కారణం ఉందా అని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అంతా స్వయంకృతం అంతేగాక చావుకు మించిన శిక్ష లేదు. అతని పోస్టు మార్టం తరువాత నిజాలు బయటకు వస్తాయి అని రక రకాల పుకార్లు చెలరేగుతున్నాయి.

తన అధికార దాహం తీర్చుకోవడానికి ఎంతో మంది జీవితాలతో ఆడుకున్నాడు పిట్టల దొర. కడుపు పట్టుకొని జీవనోపాధి కోసం పల్నాడు వచ్చిన పిట్టల దొర, చివరకు పల్నాడులో, ఎవరయినా పెళ్లి చేసుకోవాలన్నా ఆయన పేరు వివాహ పత్రికలో ముద్రిస్తేనే పెళ్లి చేసుకోవడానికి అనుమతి ఇచ్చే పరిస్థితికి తెచ్చాడు. అదుపు తప్పిన ఆయన కుటుంబ అక్రమాలు, రాణికి వరుస వేధింపులు, దూకుడు తనం, కుల మతాల మధ్య చిచ్చులు, ఆయనను ముప్పేటలా చుట్టు ముట్టాయి.

పిట్టల దొరకు సెక్యూరిటీ గా వచ్చిన కామేష్ రాయుడు అదే సమయంలో పిట్టల దొర ను కాపాడుతున్న సమయంలో ఆ ప్రభంజనం కామేష్ రాయుడు చేతులు నరికింది ఒక మహిళా బాధితురాలు. గతంలో కామేష్ రాయుడు ఆ మహిళ చేతుల్లో గుండు సూదులు గుచ్చాడు .చేయని తప్పుకు శిక్ష వేశాడు. వెంటనే కామేష్ రాయుడు సతీమణి అక్కడకు చేరుకొని బ్రతిమ లాడి కొంతమంది పోలీసుల సహాయంతో అక్కడి నుంచి తీసుకెళ్లింది.

పల్నాడు నియోజకవర్గంలో పిట్టల దొర పేరు మీద ఉన్న అన్ని శిలాఫలకాలు, రోడ్డుకు అడ్డంగా కట్టిన ఆర్చిలు అన్నీ ప్రజలు స్వచ్ఛందంగా ధ్వంసం చేసేశారు. పిట్టల దొర పేరు ఎక్కడా కనిపించకుండా చేసేశారు.

పిట్టల దొర అంతిమ సంస్కారాలు పల్నాడు పట్టణంలో చేయడానికి పల్నాడు నియోజకవర్గ ప్రజలు ఒప్పుకోలేదు. పిట్టల దొర సొంత గ్రామానికి తీసుకెళ్లి ఖననం చేయమన్నారు. సొంత గ్రామ ప్రజలు కూడా విముఖత చూపారు. టైమ్ గడిచే కొద్దీ పిట్టల దొర శవం ఉబ్బిపోయి విపరీతంగా దుర్వాసన వస్తుంది. ఆ వాసనకు తలలు పగిలి పోతున్నాయి. ఈగలు ముసురుతున్నాయి, ఆ వాసనకు అక్కడ వున్న ప్రజలకు కడుపులో తెములుతుంది.

మున్సిపాల్టీ పారిశుధ్య సిబ్బందిని అక్కడి వున్న వారు పిలిపించారు. పారిశుధ్య సిబ్బంది రెండు ఈత చాపలను తీసుకొచ్చి పిట్టల దొర శవాన్ని వాటిలో చుట్టి చెత్త ట్రాక్టరు లో తీసుకెళ్లారు. ఆ వాసనకు వీధి కుక్కలు మున్సిపాల్టీ చెత్త ట్రాక్టరు వెంబడి మొరుగుతున్నాయి. ఎవరికీ తెలియని

ప్రదేశంలో ఖననం చేశారు. పిట్టల దొర కడ చూపుకు ఒక్కరు కూడా రాలేదు. అంతే గాక ఒక్కరు కూడా కంట తడి పెట్టుకోలేదు.

గుండమ్మ గుండు గీసుకొని ఎవ్వరూ గుర్తు పట్టకుండా కళ్ళు ఒత్తుకుంటూ ఎదో భూతం తరుముకు వస్తున్నట్లుగా, నక్కి నక్కి తన ఇంటి నుంచి మారువేషంలో పరారయ్యింది. గుండమ్మ పరారవుతున్న సమయంలో పల్నాడు ప్రజలు రోడ్డు మీదకు వచ్చి దొంగ... దొంగ... అని అరిచారు.

Let me go un-noticed



చివరిగా, అందరినీ ప్రేమించు! అందరినీ పలకరించు!
మరల ఈ దారిన వస్తానో, రానో! రాము, రాబోము.